# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

మంగళవారం
హైదరాబాద్
08.04.2025

సంపుటి : 15 సంచిక: 209
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## రోహిత్ బౌల్డ్.. పట్టుబిగిస్తున్న ఆర్సీబీ

వాంఖడేలో రికార్డు ఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ ఓపెనర్లను కోల్పోయింది. యశ్ దయాల్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ(17) బౌల్డయ్యాడు. ఆ కాసేపటికే రియాన్ రికెల్టన్(17)ను హేజిల్‌వుడ్ ఎల్బీగా వెనక్కి పంపాడు. 38కే రెండు వికెట్లు పడ్డాయి. విల్ జాక్స్(14), సూర్యకుమార్ యాదవ్(6)లు మరోవికెట్ పడకుండా ఆచితూచి ఆడుతున్నారు. హేజిల్‌వుడ్ వేసిన 6వ ఓవర్లో రెండు రన్స్ ఇచ్చాడంతే. దాంతో, పవర్ ప్లేలో ముంబై 2 వికెట్ల నష్టానికి 54 పరుగులు చేసింది.ఛేదనలో ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించిన రోహిత్ శర్మ రెండు ఫోర్లు, ఒక సిక్సర్లు కొట్టాడు. అయితే.. యశ్ దయాల్ బౌలింగ్‌లో బంతిని అంచనా వేయలేక క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడాలనుకున్న మరో ఓపెనర్ రికెల్టన్ .. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడబోయాడు. కానీ, బంతి మిస్ అయింది. రివ్యూ తీసుకొని మరీ ఆర్సీబీ అతడి వికెట్ సాధించింది.

## బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదు



- 8 మంది ఎంపీలు ఉన్నా.. రాష్ట్రానికి తెచ్చింది సున్నా
- టీపీసీసీ చీఫ్‌మహేశ్‌కుమార్‌గౌడ్‌కామెంట్

**చట్టం , హైదరాబాద్:** బీజేపీ నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. ''దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదు? గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా? తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమ. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుంది. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు?గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదు?'' అని నిలదీశారు.

# ఆ అధికారులేనిజమైన అంధులు

- హైకోర్టు జస్టిస్ నగేష్ భీమపాక
- దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై ఫైర్
- దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసుపై ఏప్రిల్ 8న తీర్పు
- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో ప్రభుత్వం పిటిషన్

**చట్టం , హైదరాబాద్:** తెలంగాణ దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై హైకోర్టు జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంధులను కోర్టుల చుట్టూ తిప్పించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కొందరు అధికారులే నిజమైన అంధులని ఆయన వ్యాఖ్యానించారు. అన్యాయంగా ఉద్యోగాల నుంచి తొలగించారని కొందరు అంధ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. వేరువేరు కారణాలతో తొలగించడంపై 8 ఏళ్లుగా వారు న్యాయపోరాటం చేస్తున్నారు. వారంతా కోర్టుల చుట్టూ తిరగడానికి కారణమైన అధికారులపై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల తీరుతో కొందరి అంధుల ఉద్యోగ జీవితం మసకబారుతోందని ధర్మాసనం పేర్కొంది.

**దిల్‌సుఖ్‌నగర్‌బాంబు బ్లాస్టింగ్‌కేసులో..**

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారం (ఏప్రిల్ 8) తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో జరిగిన పేలుళ్లలో 18 మంది మృతి చెందగా.. 130 మందికి గాయాలయ్యాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు యాసిన్ బత్కల్ సహా ఐదుగురికి 2016లో ఎన్‌ఐఏ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఉరిశిక్ష విధించింది. దీనిపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించనుంది. ఇప్పటికీ బత్కల్ పరారీలోనే ఉన్నాడు.



**కంచ గచ్చిబౌలి భూముల విషయంలో..**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది



## హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు ఎత్తేయండి

- న్యాయపరమైన కేసులు ఉత్పన్నం కావొద్దు
- పోలీసులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**చట్టం , హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## ప్రభాకర్‌రావే కీలకం


- ఫోన్ ట్యాపింగ్ కేసుపై పోలీసుల కౌంటర్‌దాఖలు
- తదుపరి విచారణను ఈ నెల15కి వాయిదా

**చట్టం , హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ పోలీసు అధికారి ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో ప్రభాకర్ రావే కీలకమని పేర్కొన్నారు. ఎస్ఐబీలో ఎస్‌వోటీని నెలకొల్పింది ఆయనేనని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు వివరించారు. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలోనే ఇది పని చేసిందన్నారు. '' ఫోన్ ట్యాపింగ్ ప్రధాన లక్ష్యంగా ఎస్‌వోటీ విధులు నిర్వహించింది. ప్రతిపక్ష నేతలు, కొందరు అధికారులు, వ్యాపారులు, రియల్టర్లను బెదిరించి డబ్బు వసూలు చేశారు. ఐపీఎస్ అధికారిగా పదవీ విరమణ పొందిన ప్రభాకర్‌రావు చట్టపరంగా దర్యాప్తునకు సహకరించలేదు. ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అతడు... హైదరాబాద్ వస్తున్నానని ట్రయల్ కోర్టులో పిటిషన్ వేశారు. దాదాపు 9 నెలలు గడిచినా భారత్‌కు తిరిగి రాలేదు''



అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు వివరించారు. అందువల్ల ఆయన బెయిల్ పిటిషన్ కొట్టివేసి, పోలీసు దర్యాప్తునకు సహకరించేలా ఆదేశాలివ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.

## టీ20ల్లో కోహ్లీ సంచలనం.. తొలి భారత క్రికెటర్‌గా రికార్డు



**చట్టం:** భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ టీ20ల్లో సంచలనం సృష్టించాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన విరాట్ ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 13 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఈ విధ్వంసక బ్యాటర్ 386 ఇన్నింగ్స్‌ల్లోనే 13 వేల క్లబ్‌లో చేరాడు. ఈ మైలురాయికి చేరుకున్న తొలి భారత ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడీ మాజీ సారథి. ఐపీఎల్ 18వ సీజన్‌లో రెచ్చిపోయి ఆడుతున్న ఈ ఆర్సీబీ ఓపెనర్ ముంబై ఇండియన్స్‌పై అర్ధ శతకం బాది ఈ ఫీట్ సాధించాడు. పొట్టి క్రికెట్‌లో తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 13 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఆటగాళ్లు వెస్టిండీస్ లెజెండ్ క్రిస్ గేల్ (Chris Gayle) ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. యూనివర్సల్ బాస్ అయిన గేల్ కేవలం 381 ఇన్నింగ్స్‌ల్లోనే టీ20ల్లో 13, 000 రన్స్ బాదేశాడు.

## బనకచర్ల సంగతి తేల్చండి

- అనుమతి లేకుండా ఏపీ ప్రాజెక్ట్‌ఎలా చేపడుతుంది
- ప్రాజెక్టు పూర్తి వివరాలు, దానివల్ల తెలంగాణపై ప్రభావం వివరాలు ఇవ్వాలి
- జేఆర్‌ఎంబీ సమావేశంలో తెలంగాణ అధికారుల వాదనలు

**చట్టం , హైదరాబాద్:** గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్‌ఎంబీ) ఛైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని జలసౌధలో జీఆర్‌ఎంబీ సమావేశం జరిగింది. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ ప్రస్తావించింది. ఏపీ ప్రభుత్వం సమాచారం, వివరాలు దాచిపెడుతోందని తెలంగాణ అధికారులు ఆరోపించారు. ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయని, కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు పూర్తి వివరాలు, దానివల్ల తెలంగాణపై ప్రభావం తదితర వివరాలు ఏపీ ప్రభుత్వం అందించాలని తెలంగాణ అధికారులు బోర్డును కోరారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఏపీ అధికారులు బనకచర్ల ప్రాజెక్టుకు ఇంకా డీపీఆర్ తయారు చేయలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు పెదవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పనులపై సమావేశంలో చర్చించారు. రూ.15 కోట్లతో తక్షణ మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీలో సమ్మె సైరన్

- మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ పిలుపు
- ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు సమ్మె నోటీసులు అందజేత
- సమస్యలు పరిష్కరించకుంటే ఎంతదూరమైనా వెళ్తామని ప్రకటన
- సమ్మెకు మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు కలిసి రావాలని పిలుపు

**చట్టం , హైదరాబాద్:** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగనుంది. మే 6 అర్ధరాత్రినుంచి సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ నిర్ణయించింది. ఈ మేరకు ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నిర్ణయం తీసుకుంది. అనంతరం టీజీఎస్‌ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్, కార్మిక శాఖ కమిషనర్‌కు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం ఆర్టీసీ కార్మికులు నినాదాలు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసీ కార్మికులకు వేతనాలు సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 7 తారీఖు వరకు ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదని ఆర్టీసీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) జనవరి 27న తమ డిమాండ్లు పరిష్కరించాలని...లేదంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించింది. సంస్థకు నోటీసులు సైతం ఇచ్చింది. సమ్మెకు నోటీసులు ఇచ్చినా యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఇక సమ్మెనే శరణ్యం అని జేఏసీ భావించింది




## బీజేపీ వర్సెస్‌ఎంఐఎం..

- ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి
- బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు
- రెండు పార్టీల అభ్యర్థుల మధ్యే పోటీ
- ఈ నెల 23న ఎన్నికలు.. 25న ఓట్ల లెక్కింపు

**చట్టం , హైదరాబాద్:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీకి నామినేషన్ల పరిశీలన ముగిసింది. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను ఎలక్షన్ కమిషన్ తిరస్కరించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి అభ్యర్థులెవరూ పోటీ చేయట్లేదు. దీంతో భాగ్యనగరంలో బీజేపీ ఎంఐఎం రెండు పార్టీలే తలపడనున్నాయి. ఈ నెల 23న ఎన్నికలు జరగనుండగా 25న ఓట్ల లెక్కింపు ఉండనుంది. ఈ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధి నుంచి 81 మంది కార్పొరేటర్‌లతో పాటు 29 ఎక్స్అఫిషియో సభ్యులతో కలిపి మొత్తం 112మంది ఓటర్లున్నారు.

**కార్పొరేటర్ నుంచి..**

2019లో మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి ఎమ్మెల్యేల కోటా నుంచి శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం గత మార్చి29న ముగిసింది. కాగా ఆయనను జీహెచ్‌ఎంసీ నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా మజ్లిస్ మరోసారి ఖరారు చేయడం గమనార్హం. 2009లో జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఆయన మొదటిసారి నూర్‌ఖాన్‌బజార్ డివిజన్ కార్పొరేటర్‌గా, రెండవసారి 2016లో డబీర్‌పురా కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీకి సన్నిహితునిగా, పార్టీ పట్ల అంకిత భావంతో పని చేయడంతో పాటు షియా వర్గం నాయకులు సిఫారసు చేయడంతో మజ్లిస్ మళ్లీ మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండిని శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థిగా ఖరారు చేసినట్టు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.



**ఏబీవీపీ నుంచి గౌతమ్‌రావు ప్రస్థానం..**

ఉన్నత విద్యావంతుడు, విజ్ఞాన భారతి విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్. గౌతమ్‌రావుకు హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం బీజేపీ కల్పించింది. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీలో విద్యార్థి దశ నుంచి ఆయన రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. గడచిన 15 ఏళ్లుగా బీజేపీలో కొనసాగుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా ఇటీవలి వరకు పనిచేశారు. ఇటీవల జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఈ ఎన్నికపై దృష్టి సారించింది.

## వార్కారి లకు సన్మానం..



**చట్టం బీర్కూర్ :** బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామములో సప్త కార్యక్రమములో కీర్తనలు ఆలపించిన, తబలా వాయించిన వార్కరీ కిష్టపూర్ గంగారాం మహారాజ్, తబల మాస్టర్ జ్ఞానేశ్వర్ను, ముదేల్లి సోపన్ ను మాజీ సర్పంచ్. వెంకటరమణ రావు దేశ్ముఖ్ సన్మనించారు. ఈ కార్యక్రమములో విట్టలేశ్వర స్వామి, దేవాలయ, కమిటీ సభ్యులు. పున సాయిలు, ముత్యం. సాయిరెడ్డి, సుప్పని సతీష్, ధాత్తు, సత్యనారాయణ, అంజగౌడ్, పుదరి లక్ష్మన్, శ్రీనివాస్ గౌడ్, ch శ్రీనివాస్, Y అంజగౌడ్, రాములు, దశరత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాంబపూర్ లో వరి కొనుగోలు కేంద్రం..



**చట్టం బీర్కూర్ :** బీర్కూరు మండలం సంబపూర్ గ్రామంలో బీర్కూర్ మండలం సాంబాపూర్ లో ఐ కే పీ అద్వర్యంలో వరి కొనుగోలు కేంద్రంన్ని ప్రారంభించారు. ఏ ఎం సీ డైరెక్టర్ రాంబాబు అధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రంన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర కే వరి ధాన్యాన్ని అమ్మాలని రైతుకు సూచించారు. రైతులు దళాలులకు నమ్మి మోసపోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఏం గంగాధర్, సమైక్య అధ్యక్షులు నాగలక్ష్మి, పండరి కాంగ్రెస్, పార్టీ నాయకులు బంగారు రవి, హనుమద్లు, ex జడ్పీటీసీ శ్రీనివాస్, ex చేర్మెన్ మొగలగొండ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం..



**చట్టం బీర్కూర్ :** బాన్సువాడ మండలం పులుకుచ తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అంజయ్య గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన వరి ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 500 రూపాయలు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా పండించిన వరి ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలని బయట దళారులను నమ్మి మోసపోవద్దని మార్కెట్ చైర్మన్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపిమేడం పద్మ సాయిలు, ఏఎంసి డైరెక్టర్ మోహన్ రెడ్డి, దూప్య నాయక్ గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట కింది తండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపిఎం సువర్ణ



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని గుట్ట కింది తాండ గ్రామంలో నూతనంగా ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాన్ని మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంతకుముందు ఏ విధమైన సేవలు సొసైటీ మీకు అందించిందో అదే విధంగా ఐకెపి ద్వారా కూడా సేవలు అందుతాయని అన్నారు. జీకే తండ గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు మైపాల్ నాయక్ మాట్లాడుతూ మన ఊరికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఈ ఐకెపి సెంటర్ను తీసుకొచ్చినమని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరు కూడా దళారులను నమ్మొద్దని, ఇంతకు ముందులాగే సొసైటీ ఏ విధంగా అయితే కొన్నదో అదే విధంగా ఈ ఐకెపి కూడా కొంటుందని అన్నారు. అనంతరం ఐకెపి సువర్ణ మాట్లాడుతూ మీరు ఇంతకుముందు సొసైటీ కి ఏ విధంగా సహకరించారో అదే విధంగా మాకు కూడా సహకరిస్తే సన్నరకం దొడ్డు రకం ప్రభుత్వం ఏ రేట్ అయితే నిర్ణయిస్తుందో అదే రేటు ప్రకారం మీకు చెల్లిస్తామని అన్నారు. దీని ద్వారా మీ గ్రామ సంఘమే లాభపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సాంబార్ లత, ఉపాధ్యక్షురాలు గాయత్రి, అధ్యక్షులు నవీన్ గౌడ్, గుట్ట గంగాధర్, సంతోష్ రెడ్డి, ఏఈఓ ప్రశాంత్, శివరాం, పేరు శ్రీనివాస్, రవి, గోపాల్, ఆకాష్, సిపి రాము, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి అధికమైతే హైపర్ టెన్షన్ : శంకర్



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సమావేశంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి శంకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 2025 "నేడు తీసుకునే ఆరోగ్య నిర్ణయాలే రేపటి జీవననాణ్యతను నిర్దేశిస్తాయి " అని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యకరమైన అలవాట్లతో ప్రతిరోజు వ్యాయామం చేయాలని తెలిపారు. మానసిక ఒత్తిడి నుండి దూరం అవ్వాలని మానసిక ఒత్తిడి అధికమైనట్లయితే హైపర్ టెన్షన్, డయాబెటిక్ లాంటి వ్యాధులు రావడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇవి మానవ జీవితాలను మెల్లగా కానీ ఘాటుగా ప్రభావితం చేసే వ్యాధులు. అందుకే ఈ దినాన్ని ఉపయోగించి ఈ సమస్యపై దృష్టి పెట్టడం సముచితమైనది. అసంక్రమిక వ్యాధులు అంటే ఒకరినొకరికి సంక్రమించనివి, దీర్ఘకాలికంగా ఉండే వ్యాధులు. ప్రధానంగా ఇవి నాలుగు రకాలుగా ఉంటాయి:

1. గుండె సంబంధిత వ్యాధులు (Cardiovascular diseases)
2. క్యాన్సర్
3. ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు (like COPD, asthma)
4. మధుమేహం (Diabetes)

ప్రపంచ స్థాయిలో అసంక్రమిక వ్యాధుల ప్రభావం:

ప్రపంచవ్యాప్తంగా జరిగే మొత్తం మరణాల్లో సుమారు 74% అసంక్రమిక వ్యాధుల వల్లనే జరుగుతున్నాయి. ఈ వ్యాధులు ముఖ్యంగా తక్కువ ఆదాయ మరియు మధ్య ఆదాయ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. చాలా NCDలు జీవనశైలి సంబంధిత కారణాలతో కలుగుతున్నాయి: అధిక బరువు, ధూమపానం, మద్యం, ఫాస్ట్ ఫుడ్ వినియోగం, వ్యాయామ లేకపోవడం. వ్యక్తిగత స్థాయిలో బాధ్యత మానవులు తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా 80% వరకు ఈ వ్యాధులను నివారించవచ్చు. ఉదాహరణకు, సత్వర ఆహారం తగ్గించడం, ఫిజికల్ యాక్టివిటీ పెంచడం, ధూమపానం మానడం వంటి చర్యలు.

2. సామాజిక మరియు పాలనా ప్రమేయం:

ప్రభుత్వాలు ఆరోగ్య విధానాలను రూపొందించాలి. స్కూళ్లు, ఆఫీసులు, వర్క్‌ప్లేస్‌లలో ఆరోగ్యానికి అనుకూల వాతావరణం కల్పించాలి. ప్రజలకు ఆరోగ్య సమాచారం అందించాలి.

3. ఆరోగ్య సేవల సమానత్వం:

పేదలు కూడా సరసమైన ధరకే, సమర్థవంతమైన చికిత్సలు పొందేలా హెల్త్‌కేర్ సిస్టమ్ పటిష్టంగా ఉండాలి. రూరల్ మరియు అర్బన్ మధ్య గ్యాప్ తగ్గించాలి.

4. నెల్సన్ మండేలా మాటలతో చెప్పాలంటే:

"ఆరోగ్యం అనేది విలాసం కాదు, అది మానవ హక్కు!"

అసంక్రమిక వ్యాధులు మౌనంగా రాగలవు, కానీ మన అవగాహన ఓ శక్తివంతమైన ఆయుధం."

ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు స్వర్ణ లత, భానుప్రియ, ఇందిరా, స్వరూప, విజయ, ఆనంద్, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, ఆశా కార్యకర్తలు పాశం జ్యోతి, సునీత, ప్రియాంక, ఇంకా పోలొచ్చారే పేరు మీద ఉంది పాల్గొన్నారు.

# అంబ భవాని సాక్షిగా "ఆ పైసా" ముట్టను..

- **వాళ్లు పైసా ముట్టలేదని భవాని మాతమై ఒట్టేస్తారా..?**
- **షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు**
- **మహల్ ఎలికట్టలో రేషన్ షాపు ప్రారంభం**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:–** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. "అంబ భవాని సాక్షిగా చెబుతున్నా ...పరిశ్రమల దగ్గర నేను ఒక్క నయా పైసా కూడా ముట్టలేదు. నన్ను దూషించే వాళ్లు గుండెలపై చేయి వేసుకుని భవాని మాతమై ఒట్టు పెట్టాలి" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. సోమవారం ఫరూక్‌నగర్ మండలం మహల్ ఎలికట్ట గ్రామంలో నూతన రేషన్ షాపును ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా సన్నబియ్యం పంపిణీ చేసి, ప్రజల్లోకి వెళ్లారు."గతంలో రేషన్ బియ్యం దారితప్పేది.దళారుల చేతుల్లోకి వెళ్తూ, పేదల నోటికి రాలేది కాదు. ఇప్పుడు పరిస్థితి మారింది. పేదలు తినే సన్నబియ్యం వాళ్లకు చేరుతోంది. ఎవరికి ఇవ్వడం లేదు. రేషన్ సరుకులు ఇక మాఫియాల కంట్రోల్‌లో ఉండవు" అని వ్యాఖ్యానించారు.

**ఎవరైనా పోటీకి వస్తే చూసుకుంటా**

గ్రామస్తులతో ముఖాముఖీగా మాట్లాడిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మీ కన్నా ఎక్కువ కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. గ్రామాల్లో అడిగిన పనుల్లో కొన్నైనా చేసే సత్తా నాకుంది. అనుభవం లేని పోరులు ఉరుకులు పరుగులు పెడతే, మీరు జర చూసుకోవాలి" అని ప్రత్యర్థులకు సూచనలూ, హెచ్చరికలూ ఇచ్చారు.

**మహిళల కృతజ్ఞతలు పాదాభివందనం**

రేషన్ షాపు కోసం మాహిళలు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. ఆ కృషికి న్యాయం జరగడంతో, ఎమ్మెల్యే శంకర్‌కు మహిళలు పాదాభివందనాలు చేశారు. "ఇంతకాలం ఎలికట్ట నుంచి ఎలుకట్టకు నడుచుకుంటూ వెళ్లి రేషన్ మోసుకొచ్చాం. ఇప్పుడు షాపు ఊరిలో వచ్చేసింది. మా కష్టాన్ని తెలుసుకుని స్పందించిన మా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు" అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

**"పోల్యూషన్ దోషులు గత పాలకులే"**

"గత పాలకులు పరిశ్రమల వద్ద డబ్బులు తీసుకొని పొల్యూషన్ మీద నోరేయలేదు. నేను మాత్రం ఒక పైసా కూడా తీసుకోను. డబ్బులు తీసుకుంటే పొల్యూషన్ కనిపించదు, తీసుకోకపోతే కనిపిస్తుందా?" అని ప్రశ్నించారు. పరిశ్రమల పై తన వైఖరి స్పష్టం చేశారు.

**"తప్పు చేస్తే ఊరుకోం"**

"మా గ్రామ మహిళలు తప్పు చూసినవారిని కన్నబిడ్డలైనా విడిచిపెట్టరు. యువతను సన్మార్గంలో నడిపించే బాధ్యత మహిళలదే" అని శంకర్ వ్యాఖ్యానించారు.

**విశ్వసనీయత – మాట ఇచ్చితే నిలబడతా**

"ఎన్నికల సమయంలో చాలామంది వాగ్దానాలు చేస్తారు. నేను మాత్రం 10 సమస్యలు చెప్తే కనీసం కొన్ని అయినా తీర్చే ప్రయత్నం చేస్తాను" అని విశ్వాసాన్ని కలిగించేలా చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు పార్థసారథి, పంచాయతీ కార్యదర్శి తేజస్విని, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

## లోలం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నవీన్ గౌడ్



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని లోలం గ్రామంలో నూతనంగా ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాన్ని మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ ప్రారంభించారు. మాజీ అధ్యక్షులు గుట్ట గంగాధర్ లోలం గూర్చి మాట్లాడుతూ మన ఊరికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఈ ఐకెపి సెంటర్ను తీసుకొచ్చినమని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరు కూడా దళారులను నమ్మొద్దని, ఇంతకు ముందులాగే సొసైటీ ఏ విధంగా అయితే కొన్నదో అదే విధంగా ఈ ఐకెపి కూడా కొంటుందని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. అనంతరం అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచనలు ఇచ్చారు. మన ఊరు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. అనంతరం ఐకెపి సువర్ణ మాట్లాడుతూ మీరు ఇంతకుముందు సొసైటీ కి ఏ విధంగా సహకరించారో అదే విధంగా మాకు కూడా సహకరిస్తే సన్నారకం, దొడ్డు రకం ప్రభుత్వం ఏ రేట్ అయితే నిర్ణయిస్తుందో అదే రేటు ప్రకారం మీకు చెల్లిస్తామని అన్నారు. దీని ద్వారా మీ గ్రామ సంఘమే లాభపడుతుందని అన్నారు. రైతులు యువకులు నాకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు వేషాల రేవతి, ఉపాధ్యక్షురాల పి,సావిత్రి, ఎల్ గంగలత, కె సౌజన్య, వి డి సి సభ్యులు ఏ రామకృష్ణ, డి సాయిలు, అధ్యక్షులు నవీన్ గౌడ్, గుట్ట గంగాధర్, సంతోష్ రెడ్డి, కాంట్రాక్టర్ సంతోష్ రెడ్డి, సుధాకర్, బైరయ్య, ఏఈఓ ప్రశాంత్, మాజీ సర్పంచ్ శేఖర్, కే రవీందర్, రాంపూర్ గంగాధర్, సిఏ కిషన్, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిర్నాపల్లి గ్రామంలో ఐకెపి ప్యాడి సెంటర్ ను ప్రారంభించిన మండల అధ్యక్షులు నవీన్ గౌడ్



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో ఐకెపి ద్వారా నిర్వహించే పాడి సెంటర్ ను ఈరోజు మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ ప్రారంభించారు. మన ప్యాడి సెంటర్ ద్వారా ఎన్ని లాభాలు పొందుకుంటున్నాము అన్నది గ్రామ సంఘానికి తెలుసు, ఎందుకంటే ఇది వరకే ఐకెపి ద్వారా పలుమార్లు సన్న వడ్లు దొడ్డు వడ్లు కొన్న అనుభవం గ్రామ సంఘానికి ఉందని అన్నారు. దీని ద్వారా మనం పొందుకునే లాభాలు ఏంటి నష్టాలు ఏంటో మనకు తెలిసింది కాబట్టి ఈ ప్యాడి సెంటర్ ను లాభాల బాటలో నడిపించుకోవాలని వారికి సూచించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా శక్తి మహా విలువైందని దానికి తోడు మన ఇందిరమ్మ రాజ్యాన్ని మనం తెచ్చుకున్నామని మహిళా సంఘాలకు ఏ విధమైన సహకారం కావాలన్నా మన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఈ ప్యాడ్ సెంటర్ ద్వారా వడ్లను కొనుగోలు చేయాలని మీకు అందుబాటులో ఉండి నడిపిస్తున్న మహిళలను గుర్తుంచుకోవాలని రైతులను కోరారు. సొసైటీ ఉన్నప్పటికిని మన ప్యాడి సెంటర్ ద్వారా కొనుగోలు చేస్తే మీ సంఘాలు బలపడతాయని ఆయన అన్నారు. అనంతరం ఏపీఎం సువర్ణ మాట్లాడుతూ ఎప్పటిలాగానే ఇప్పుడు కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడమైనది సిర్నాపల్లి గ్రామంలో రైతులు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే మన గ్రామం లో తాడి సెంటర్ ఉంది అని మర్చిపోవద్దని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గంగమని, ఎల్ఐసి గంగాధర్, సాయిలు, జమీల్, అధ్యక్షురాలు జి సవిత, ఎన్ కవిత, ఏపీఎం సువర్ణ, సిసి ఉదయ్ కుమార్, సిసి అనురాధ, ఏవో ప్రశాంత్, వివోఏ సిహెచ్ సువర్ణ, సప్పి, సప్న, గ్రామ వీడిసి సభ్యులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



- **మాత, నవజాతి శిశువుల సంరక్షణ, సంక్షేమం**
- **గర్భిణుల స్త్రీలకు, సలహా సూచనలు**
- **ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్**

**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపె రవీందర్ మాట్లాడుతూ వీరన్న గుట్ట అంగన్వాడి కేంద్రంలో మాత, నవజాతి శిశువుల సంరక్షణ, సంక్షేమం, గర్భిణీ స్త్రీల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేసి పోషక పదార్థాల గురించి సలహాలు, సూచనలు ఇవ్వవలసిందిగా అంగన్వాడి సిబ్బందికి, ఆశ వర్కర్లకు, సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1950 సంవత్సరంలో ప్రారంభించి ఆరోగ్య ప్రవచనాలను పరిష్కరించే విధంగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధన కాన్పులు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త విజయ, అంగన్వాడీ కార్యకర్తలు ఈ శాంత, విజయలక్ష్మి, బి శాంత, ఆశ కార్యకర్తలు స్వప్న, స్రవంతి, కవిత తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాల పై మైనార్టీలకు అవగాహన



**చట్టం, నిర్మల ప్రతినిధి :** కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఖాన్ ఆదేశాల మేరకు స్కీం అడ్వైజర్ సుభాష్ తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్ సెంటర్ ను సందర్శించి మహిళలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు, రాజీవ్ యువ వికాసం పథకం గాని, పి.యం ఈ.జీ.పి లోన్ గాని మరి ఎన్నో పథకాలు అందుబాటులో ఉన్నాయి అన్ని మహిళలకు ఈ పథకాలు వర్తిస్తుంది అవగాహన లేనిచో ఎవరు కూడా మైనార్టీలు ఎక్కువ శాతం స్కీం పథకాలలో పాల్గొనడం లేదు ప్రతి వీధిలో వార్డులలో స్కీమ్ అడ్వైజర్ సుభాష్ మోటివేషన్ కల్పిస్తున్నామని తెలిపారు. మరియు ఇట్లాంటి కార్యక్రమాలు వార్డులలో గ్రామాలలో నిర్వహించాలని ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సంగం అధ్యక్షులు షేక్ ముజాహిద్ కి కోరారు ప్రభుత్వ పథకాలు ఎన్నో ఉన్నాయి కానీ అవగాహన లేకపోవడంతో ఎన్నో పథకాలు వినియోగించడం లేదు అని తెలిపారు. ఈ పథకాలు మీకు వర్తించాలంటే సరైన పత్రాలు ఉంటే మీకు వ్యాపారం నిమిత్తం లోన్లు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సంఘం అధ్యక్షులు షేక్. ముజాహిద్, అఫ్రోజ్ పాషా, జుబేర్, జఫర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీలో విజయవంతంగా ముగిసిన చెస్ పోటీలు




**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ శాసన సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీలో సోమవారం క్యాంపస్‌లో ఏప్రిల్ 6, 7 తేదీల్లో రెండు రోజుల చెస్ పోటీలు నిర్వహించగా విజయవంతంగా ముగిశాయి. గ్రామీణ యువతలో చెస్ ఆటపై ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో చెస్ నెట్‌వర్క్ సంస్థ, గ్యాప్‌స్కిల్స్ లెర్నింగ్ సొల్యూషన్స్ మద్దతుతో ఈ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర ట్రిబుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీధర్షన్, ఏవో రణధీర్ లతో కలిసి ముగింపు సమావేశానికి హాజరయ్యారు. వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ ఈ పోటీల్లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఆరురౌండ్లుగా ఈ పోటీలు సాగాయని తెలిపారు. "చెస్ ఆట అనేది క్రీడ మాత్రమే కాదు, అది మనోబలాన్ని పెంచే సాధనం. ఇది విద్యార్థుల్లో వ్యూహాత్మక ఆలోచన, ఏకాగ్రత, నిశ్చలత వంటి విలువలను పెంపొందిస్తుంది. ఇలాంటి ఆటల ద్వారా గ్రామీణ విద్యార్థులకు ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యం లభిస్తుంది. ఈ విధమైన కార్యక్రమాలను విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది," అని పేర్కొన్నారు. చివరగా విజేతలకు బహుమతులు అందజేశారు.

చెస్ నెట్‌వర్క్ స్థాపక సభ్యుడు సుధీర్ కొధాటి మాట్లాడుతూ, “చెస్ ఆట గ్రామీణ యువతలో ఆలోచనా శక్తిని పెంపొందించడమే కాకుండా, సాంస్కృతిక చైతన్యం తీసుకురాగలదు,” అని పేర్కొన్నారు. విజేతలకు 26వేల రూపాయలు నగదు బహుమతులతో పాటు 50 చెస్ బోర్డులు పంపిణీ చేశామని తెలిపారు. .ఈ కార్యక్రమంలో చెస్ నెట్‌వర్క్ ప్రతినిధులు సంజయ్ గజ్జల, హరి శ్రేరామోజు, రాజన్న, కిరణ్ మర్రెడ్డి, ఆర్జీయూకేటీ స్పోర్ట్స్ అధికారులు ప్రభాకర్ రావు, పిడి శ్యాంబాబు, పీఈటీలు వసంత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం




**చట్టం తానూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజెన్, ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, విట్టల్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం తానూర్ మండలంలోని బోల్సా, బెంబర్, ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన జై బాపూ జై భీమ్ జై. సంవిధాన్ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న మాట్లాడుతూ.. మన దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొందరు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో ఉన్నందున ఎట్టికేలకు దుష్టశక్తులను ఆపాలని వారు పేర్కొన్నారు భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన బాపూజీ, భారత రాజ్యాంగ సెల్ఫీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆస్తిత్వాన్ని వారి కృషిని గుర్తు చేశారు. వారు రాజ్యాంగంలో ప్రతి ఒక్క పౌరుడికి సమానత్వం అధికారం మరియు అన్ని విధాలుగా జీవించే స్వచ్ఛ కల్పించాలని పేర్కొన్నారు. దానికి అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని సమర్థించారు. కేంద్రంలోని బిజెపి పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తుందని విమర్శించారు. ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని సమాజంలో సమానత్వం పౌరుల హక్కుల, పరిరక్షణ కోసం బాపూజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపి న పథకం అనుసరించాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మానేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, జై బాపూ జై భీమ్ జై సంవిధాన్.కార్యక్రమంలో రామ్ భూపాల్ తాలూకా ఇంచార్జి. తానూర్ మండలం పతే రాజేశ్వర్ మాజీ సారంగాపూర్ జడ్పీటీసీ మాజీ కోఆప్షన్ సభ్యులు గోవిందరావు పటేల్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, తానూరు మండల అధ్యక్షులు హున్గుందే పుండలిక్ పటేల్, మాజీ సర్పంచ్ మధు పటేల్, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మౌలా ఖాన్, అటల్ దేవదాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు జంగు పోతన యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
మంగళవారం
08.04.2025


# బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమపై తనదైనా ముద్ర వేసిన సినీనటుడు,దర్శకుడు మనోజ్ కుమార్

దేశభక్తి చిత్రాలతో ఖ్యాతి గడించి వెండితెరకు మిస్టర్ భారత్ గా నిలిచిన మనోజ్ కుమార్ శాశ్వత నిష్క్రమణ బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమకే కాదు యావత్ భారతదేశ సినిమా అభిమానులకు ఓ తీరనిలోటు! సుప్రసిద్ధ నటుడు, రచయిత, ఎడిటర్, నిర్మాత, దర్శకుడు, అన్నింటికీ మించి ఆనాటి బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో దేశభక్తి అనే అంశాన్ని సినిమాకు ఫార్ములాగా మార్చగలిగిన గొప్ప మేధావి, మేరుగరణధీరుడు, భారతజాతి యావత్తు మెచ్చిన నటశిఖరం, మిస్టర్ భారత్ గా పేరుగాంచిన మనోజ్ కుమార్ శాశ్వత నిష్క్రమణ కేవలం బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమకే కాదు, దేశభక్తి మెండుగా వున్న ప్రతి ఒక్క మానవాళికి కూడా ఒక తీరనిలోటు అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. ఒక విధంగా చెప్పాలంటే మనోజ్ కుమార్ నిజమైన దేశభక్తి ప్రేమికుడు, తన సినిమాల్లో అన్ని మతాల, వర్గాల వారి పాత్రలు సృష్టించి ' దేశమంటే మనుషులోయ్ ' అని నిరూపించిన ఒక గొప్ప మానవతామూర్తి, సినిమా అనే మాద్యమం ద్వారా ఈ సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో, సామాజిక స్ఫూర్తితో తన జీవిత అధ్యంతం కృషి సల్పిన ఓ మహోన్నతమైన వ్యక్తి,నటుడు అనే పదానికి నిజమైన నిర్వచనం ఈ మనోజ్ కుమార్ అనే మాట సత్యదూరం కాదు. అంతలా తన పేరును ఎప్పటికి,ఎన్నటికీ చిరస్థాయిగా బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమలో నిలిచిపోయేలా చేసుకున్న మనోజ్ కుమార్ ప్రస్తుత, భవిష్యత్ తరాల నటులకు ఓ ఆదర్శ ప్రాయుడు అనే మాట అక్షర సత్యం. అందులో భాగంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ లాంటి కేరెక్టర్ నేపథ్యంగా తీసుకోని 1965 లో అయన తీసిన తొలి భారతీయ చిత్రం' షహీద్ ' అప్పట్లో బంపర్ హిట్ గా నిలిచింది. అంతేకాదు ఇందులో నటించిన అలనాటి నటిమణి 'నర్గీస్ దత్ ' జాతీయ పురస్కారం గెలుచుకుంది. ఈ ప్రత్యేక సందర్భంగా మనోజ్ కుమార్ ఢిల్లీకి వెళ్ళినప్పుడు నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్రి గారు ఈ సినిమాను చూసి ముచ్చటపడి మరుసటి రోజు టికి ఆహ్వానించి మనోజ్ తో నేను 'జై జవాన్,జై కిసాన్' అనే నినాదం ఇచ్చాను కదా! ఆ నినాదంపై సినిమా తీయరాదు అని మనోజ్ కుమార్ ను అడగడం అప్పట్లో ఓ సంచలనాత్మక విషయంగా పరిణమించింది. అయితే ప్రధాని తనతో చెప్పిన మాటతో ఎంతో స్ఫూర్తి పొంది సైనికుడు,రైతులకు బాసటగా నిలిచేలా ' ఉపకార్ ' చిత్రాన్ని నిర్మించి మరీ అశేష బాలీవుడ్ సినిమా అభిమానుల, ప్రేక్షక మహాశయుల హృదయాలను గెలుచుకోగలిగిన దీరోదత్తుడు,ఒక గొప్ప చరిత్ర సృష్టికర్త ఈ మనోజ్ కుమార్.ఇక ఆ సినిమాలోని ' మేరీ దేశ్ కీ ధర్తీ ' పాట జనాన్ని ఒక ఊపు ఊపడం తద్వారా సినిమాలో పాత్రకు పెట్టిన పేరు భారత్ మనోజ్ కుమార్ నిక్ నేమ్ అయ్యింది. ' మిస్టర్ భారత్ ' గా. ఇలా చెప్పుకుంటూ పోతే పాచ్ఛాత్య సంస్కృతి చెడ్డది కాకపోయినా దానిని చెడుగా ఇమిటేట్ చేస్తున్న



వారిపై 'పూరబ్ ఔర్ పశ్చిమ్ 'తీశాడు.దాంతో మనోజ్ మన సంస్కృతి మనకు ముఖ్యం అని చాటాడు.ఇక దేశంలో నిరుద్యోగం, యువకుల్లో పేరుకుపోతున్న అనిచ్చితిపై 'రొటీ కపడా ఔర్ మకాన్ 'తీశాడు.నేటికీ కూడా మన ప్రభుత్వాలు ఈ మూడింటిని అందించడానికి నానా యాతన పడుతూనే వుంటారు.

ఏదిఎమైన సినిమా జీవితమే శ్వాస,నిశ్వాసగా తన జీవిత ప్రయణాన్ని అత్యంత సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లిన మనోజ్ కుమార్ బ్రిటిష్ వారు అక్రమించుకున్న చిన్న సంస్థానాల నుంచి వారిపై సాయుధ పోరాటం చేసిన వారి కథలో అయన తీసిన ' క్రాంతి ' చిత్రం సూపర్ డూపర్ హిట్ అయ్యి భాష తెలియని రాష్ట్రాలలో సైతం భారీస్థాయిలో కలెక్షన్లను రాబట్టి అందరిచే శేభాష్ అనిపించుకుంది.అదే మాదిరి కార్మికుల సమస్యతో ఆయన తీసిన ' షోర్ ', నిరుద్యోగం తరపున ఆయన తీసిన' క్లర్క్' బాలీవుడ్ సినిమా ప్రేమికుల నీరాజనాలు అందుకోవడం ఒక గొప్ప విశేషం.ఏమైనా ఒకప్పటి అలనాటి మేటి బాలీవుడ్ నటదిగ్గజం,ట్రాజెడీ చిత్రాలకు మారుపేరుగా నిలిచిన దిలీప్ కుమార్ నటించిన ' జుగ్ను ', ' షహీద్ ', ' షబ్నమ్ ' వంటి చిత్రాలను చూసి ఎంతో స్ఫూర్తి పొందడమే కాదు తాను కూడా ఏనాటికైనా దిలీప్ కుమార్ లా పెద్ద హీరో కావాలని కలలు కనడమే కాదు, ఆ కలను సాకారం చేసుకున్న గొప్ప కృషివలుడు,' కృషితో నాస్తి దుర్భిక్షం ' అనే నీతి పదానికి ఎనలేని సార్ధకత చేకూర్చుకున్న మహా నటుడు మనోజ్ కుమార్ బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమపై చెరగని ముద్ర వేసి మరీ నింగికి పయనమై వెళ్లిన ఈ విషాద సమయాన ఒక్క బాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమ అభిమానులే కాదు,భారతదేశ వ్యాప్తంగా వున్న యావత్ సినిమా ప్రియులందరూ కూడా ఆయనకు చాలా గొప్పగా నివాళులు అర్పించాల్సిన గొప్ప తరుణం ఇదే! మా తుజే సలాం!

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

▶ **ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్**




**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించినట్లు తహసీల్దార్ ప్రేమ్ కుమార్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణ, మండల ప్రజలందరూ తమ సమస్యలు ఏమున్నా ప్రతి సోమవారం నేరుగా మండల కేంద్రంలో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదును అందజేయాలన్నారు. ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులకు సాధ్యమైనంత మేర కార్యాలయంలోనే పరిష్కారం జరుగుతుందని, ఇక్కడ పరిష్కారం కాకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ ప్రజావాణిలో మున్సిపల్ కమిషనర్ మహేష్, వివిధ శాఖల అధికారిని, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే



**చట్టం, నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలం లోని మాగి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వుదయం దినపత్రిక జర్నలిస్టు గుర్రపు వెంకటేశంను సోమవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేశంకు కాలు విరగడంతో ఆయనను పరామర్శించిన ఎమ్మెల్యే మనోధైర్యాన్నిచ్చారు. దీంతోపాటు వైద్యుల సలహాలు, సూచనలు పాటించి త్వరగా ఆరోగ్యవంతునిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు శ్రీనివాస్,అనీస్, వెంకట్‌రెడ్డి, రాజారాం, పండరి, సంతోష్ రాథోడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభించిన ఎస్సై



**చట్టం ఎల్లారెడ్డి :** న్యాయ సేవా ప్రాధికార సంస్థ న్యూఢిల్లీ (NALSA) మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ఎల్లారెడ్డిలో సోమవారం మున్సిపల్ కమిషనర్ మహేష్ మరియు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ చేతుల మీదుగా మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ (CMV) కే.శ్రీనివాసా చారి, గుడిపల్లి ప్రతాప్ రెడ్డి, J.సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీవో మన్నే ప్రభాకర్



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గండిమాసానిపేట్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోనీ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో మన్నే ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. అనంతరం సొసైటీ చైర్మన్ ఏగులు నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్ కి A గ్రేడ్ ధాన్యానికి 2320 B గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇస్తుందని, అలాగే సన్నాలకు 500 బోన బోనస్ కూడా ఇస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఏగులు నర్సింలు, వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, సీఈఓ విశ్వనాథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకరయ్య, లక్ష్మణ్ నాయక్, తిరుపతి, రాజు, దాసు, మల్లేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## గ్రామ దేవతలకు ఘనంగా బోనాల పండుగ



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలం అల్మాజీపూర్ గ్రామంలో సోమవారం ముత్యాల పోచమ్మ, & నల్లపోచమ్మ అమ్మ వార్లకు గ్రామ ప్రజలు ఘనంగా బోనాలు తీసి గ్రామ దేవతలకు మొక్కులు మొక్కుకున్నారు. పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను వేడుకున్నారు.అలాగే ఈ సందర్భంగా రేపు మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నామని వివిధ గ్రామాల కుస్తీ యోధులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

## అత్యంత నిరుపేదల ఆకలి తీర్చిన మా అమ్మ నాన్న ఫౌండేషన్...



**చట్టం, భైంసా :** కీర్తి శేషులు కాంబ్లే పోసాని బాయి వర్ధంతి సందర్భంగా.. ఆమె మనుమడు కాంబ్లే సాయినాథ్ ఆర్థిక సహాయంతో భైంసా పట్టణం లోని నిర్మల్ రోడ్డుపక్కన గుడారాలు వేసుకుని నివసిస్తున్న అత్యంత నిరుపేదలకు దాదాపు 100 మందికి ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో చైర్మన్ యం ఆంజనేయులు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చడమే కాకుండా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఇలా వర్ధంతి, పుట్టినరోజు.. పెళ్లిరోజు సందర్భంగా వృధా ఖర్చు చేయకుండా ఇలాంటి నిరుపేదల అభాగ్యులకు అన్నదానం చేసి ఆకలి తీర్చినచో ఎంతో పుణ్యం వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, కాంబ్లే సాయినాథ్, చంద్ర కాంత్ పటేల్, చందు రెడ్డి, గంగాధర్ లక్ష్మీ భుమన్న తదితరులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోనీ ఆర్ అండ్ బి యందు తుడుం దెబ్బ రాష్ట్ర మహా సభలకు సంబంధించిన కరపత్రాలను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేశ్ విడుదల చేశారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, రాష్ట్ర మహా సభలను ఈనెల ఏప్రిల్ 12, 13, 14 తేదీలలో కొమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ లో, నిర్వహించడం జరుగుతుంది. ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రములోని అన్నీ జిల్లాల మండల కమిటీ, డివిజన్ కమిటీ, జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ బాధ్యతలు, అనుబంధ సంఘాలు తుడుందెబ్బ నాయకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ చేయాలనీ ఆదివాసీల, మనుగడ ను కోల్పోతున్న, ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగంలోని ఆదివాసీ హక్కులు, చట్టాలను జి.ఓ లు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలని, రాష్ట్రములో ఆదివాసీల భవిష్యత్ తీవ్ర నిరాశకు గురైందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఆదివాసీల భూములు పరాయి కర్షకు గురైనయని,ఆదివాసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని,రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయినారని, ఆదివాసీల పై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టెందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ మహా సభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూ తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలకు తెలంగాణ రాష్ట్రం లోని తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతున్నారు. గోడం గణేశ్, తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ తోడసం గోవర్ధన్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేట్టి మనోజ్, తుడుందేబ్బ అదిలాబాద్ జిల్లా ప్రదాన కార్యదర్శి సలాం వరుణ్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం గణపతి, డివిజన్ ఉపాధ్యక్షులు తొడసం ప్రకాష్, కుంర గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసులు సత్వరమే పరిష్కారం

▶ **నిజాంసాగర్ మండలంలో సాముహిక మధ్య వర్తిత్వ కేంద్రం ప్రారంభం**



**చట్టం నిజాంసాగర్:** నిజాంసాగర్ మండల కేంద్రంలో సోమవారం సాముహిక మధ్య వర్తిత్వ కేంద్రం కామారెడ్డి జిల్లా సాముహిక మధ్య వర్తిత్వ సంఘం వాలంటరీ శ్రీనివాస్ రెడ్డి నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్షణిక ఆవేశంతో జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని సూచించారు. అనంతరం ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ..రాజీ మార్గమే రాజమార్గం అని అన్నారు. సాముహిక మధ్య వర్తిత్వ కేంద్రం ద్వారం సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. సత్వరమే సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. పిట్లం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ మాట్లాడుతూ..కోర్టులు చుట్టూ తిరుగుతూ కలం వృదా చేసుకోవద్దని సూచించారు. ఈ కేంద్రం ద్వారా సమస్యలు చిటికెలో పరిష్కారం అవుతాయని సూచించారు. మండల ప్రజలు సాముహిక మధ్య వర్తిత్వ కేంద్రంను సద్వినియోగం చేదుకోవాలని సూచించారు. అనంతరం ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ.. సాముహిక మధ్య వర్తిత్వ కేంద్రంలో ఉచితంగా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కేంద్రంలో ఇరు వర్గాల సమ్మతితోనే వివాదాల పరిష్కారం అవుతాయని తెలిపారు. పూర్తిగా రహస్యంగా,నిష్పక్షితంగా ఉంటుందని అన్నారు. సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియ నుండి విముక్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగాధర్,మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చలో గిరిజన భవన్ ముట్టడికి అన్ని సంఘాల పిలుపు

▶ **గిరిజన నాయకుల ముందస్తు అరెస్టు**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు ట్రైకా రుణాలను వెంటన్నే ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న 2వందల 19కోట్ల రూపాయలు లబ్ధిదారులకు ఇవ్వాలని ఈ రోజు తెలంగాణగిరిజన సంక్షేమ భావనం గిరిజన సంఘాల ఐక్యవేదిక లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమన్ని పిలుపునిచ్చారు అందులో భాగంగానే రాష్టంలో ఎక్కడికక్కడ గిరిజన నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో గిరిజనుల ఉద్యమాని ఆపలేరు గిరిజనులకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన రెండు వందల పంతొమ్మిది కోట్ల రూపాయలు తక్షణమే విడుదలచెయ్యాలీ గిరిజన సంక్షేమ నిధులను రాజీవ్ యూవ వికాస్ వైపు మళ్లీస్తున్నది ఈ ప్రభుత్వం దీనికి వ్యతిరేకంగా రాష్టంలో ఉన్న అన్ని గిరిజన సంఘాలు కలిసి పోరాటానికి పిలుపునిస్తే ఈ అరెస్టులు చేసారని తెలిపారు. ఇదేనా ప్రజా పాలన? అని అన్నారు

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**చట్టం, భైంసా :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బైంసా మండలం చుచుంద్ గ్రామంలో బిజెపి పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమం బూత్ అధ్యక్షులు జింకోడ్ యోగేష్ మరియు తాలోడ్ గణేష్ ఆధ్వరంలో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు తాలోడు శ్రీనివాస్ రావడం జరిగినది వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంగా గౌరవ భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అనేక ధైర్యశాలి నిర్ణయాలు తీసుకున్నారని, మొట్ట మొదటగా 370 ఆర్టికల్, అయోధ్య లోని రామ మందిరం నిర్మాణము, త్రిబుల్ తలాక్, వక్ బోర్డు బిల్లు పార్లమెంటులో ఆమోదించుకోవడం ఇలాంటి అనేక కఠినమైన నిర్ణయాలు దేశ ప్రజల భద్రత కోసం తీసుకోవడం జరిగినది అదేవిధంగా ప్రపంచంలో వివిధ రాజకీయ పార్టీలలో అత్యధికంగా 10 కోట్ల పైన సభ్యత్వాలు ఉన్న పార్టీ ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అనీ ,కార్యకర్తలు మరింత ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ ప్రజల మధ్యలో ఉండాలని తెలియజేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , కేంద్ర మంత్రివర్యులకు, జాతీయ పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా కి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కి ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ గారికి, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ కి, కార్యకర్తలు, పార్టీ అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భోజన్న, మాధవ్ జైసింగ్, బిజెపి సీనియర్ నాయకులు శివ యాదవ్, గణేష్ రాచేవాడ, బండు కథగ్గావే, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేశ్వర్ పటేల్, తాజా మాజీ సర్పంచ్ పోతన్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దళారులకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకూడదు

▶ **సహకార సంఘం అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి**



**చట్టం ఎల్లారెడ్డి :** దళారులకు దాన్యం విక్రయించి రైతులు నష్టపోకూడదని తాండూర్ కిచ్చన్నపేట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి అన్నారు. సోమవారం నాగిరెడ్డి పేట మండలం తాండూరు కిచ్చన్నపేట ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని, తాండూర్, ఆత్మకూర్, జలాల్పూర్, మెల్లకుంట తండా, జప్తి జాన్కంపల్లి, బొల్లారం, రాఘవపల్లి ధాన్యం కేంద్రాలను చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి నర్సింహం సివిల్ సప్లై, నాయబ్ తాసిల్దార్, సురేష్, మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షులు బాబురావు, డైరెక్టర్లు వేముల సంగయ్య, సిద్ధిరాంరెడ్డి, విజయ్ కుమార్, గోపాల్, హనుమాన్ నాయక్, కిషన్ నాయక్, బన్సీ నాయక్, జయరాజ్, కార్యదర్శి మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ ను సన్మానించిన బహుజన నాయకులు




**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణం నందు నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నూతన ఎంఈఓ రాజులు ను బహుజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ వాది పార్టీ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు సాయిబాబ, కామారెడ్డి జిల్లా బీసీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి లింగమయ్య, మాతృశ్రీ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సాయిలు తదితరులున్నారు.

## జిల్లా వ్యాప్తంగా కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ప్రారంభం

▶ **ఎస్సై బొజ్జ మహేష్**




**చట్టం ఎల్లారెడ్డి :** న్యాయ సేవా ప్రాధికార సంస్థ న్యూఢిల్లీ (NALSA) మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు సోమవారం ప్రారంభమైనట్లు ఎస్సై భుజం మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి న్యాయశాఖ పరిధిలోని ఎల్లారెడ్డి, గాంధారి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్ మండలాల్లో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు స్థాపించబడ్డాయన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్, ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ప్రారంభంతో స్థానిక స్థాయిలో ప్రజలకు త్వరిత న్యాయం అందుబాటులోకి రావడం, కేసులు కోర్టుకు వెళ్లకముందే పరస్పర సహకారంతో పరిష్కార మార్గాలు కనుగొనడం సులభతరం అవుతుందని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో మత్తమాల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం విక్రయించాలని, ప్రభుత్వం క్వింటాల్ కి A గ్రేడ్ ధాన్యానికి 2320 B గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇస్తుందని, అలాగే సన్నాలకు 500 బోన బోనస్ కూడా ఇస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మత్తమాల సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, మాజీ జెడ్పిటిసి ఉష గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాల్మన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం ఎల్లారెడ్డి :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా సిసి రోడ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు. ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామంలో NREGS నిధుల సిసి రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా సిసి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లను నిర్మిస్తున్నారు. సోమవారం మండలంలోని మత్తమాల గ్రామంలో NREGS నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉష గౌడ మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారుకు సూచించామన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాల్మన్, మత్తమాల సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఒకరు మృతి



**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని చిన్న పూల్ వంతెన వద్ద స్నానానికి వెళ్లి ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..నిజాంసాగర్ మండలం బంజేపల్లీ గ్రామానికి చెందిన గడ్డం భాగయ్య(48) మంజీరా నది చిన్న పూల్ వంతెన వద్ద స్నానానికి వెళ్లి ప్రమాదవ శాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుని చిన్నాన్న కుమారుడు గడ్డం సాయిలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

## బిజెపి ఎమ్మెల్సీలను సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల శాసన మండలి సభ్యులుగా నేడు ప్రమాణస్వీకారం చేసిన టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ మోసపూరిత పాలన అంతనికి ఇది ఆరంభం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు, హామీలు మరిచి మోసపురితంగా వ్యవహారిస్తున్న కాంగ్రెస్ కు మేధావులు, పట్టభద్రులు, టీచర్స్ అందరు ఏకం అయ్యి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా బిజెపి పార్టీ ముందుకు పోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి ప్రజలే బుద్ధి చెప్తున్నారని అన్నారు, కాంగ్రెస్ & బిఆర్ఎస్ చీకటి ఒప్పందం తెలంగాణ ప్రజలందరు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు రెండు పార్టీలను బొంద పెట్టడం ఖాయం అన్నారు.

## రూ.500 బోనస్ ప్రోత్సహకంతో రికార్డు స్థాయిలో వరి పంటలు

- **జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు**



**చట్టం, నిజాంసాగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల రైతులకు బోనస్ రూ.500 రూపాయలు ప్రోత్సాహకం ఇవ్వడంతో రికార్డు స్థాయిలో వరి పంటలను పండించారని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు అన్నారు. ఆయన సోమవారం నిజాంసాగర్ మండలంలోని మల్లూర్,మాగి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో రైతులు రికార్డు స్థాయిలో వరి పంటలను పండించారని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు, మూడు రోజుల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాలో నగదు జమ చేస్తుందని తెలిపారు. రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,సహకర సంఘం చైర్మన్ కళ్యాణి విఠల్ రెడ్డి, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, బుడిమే శ్రీనివాస్, ఒంటరి శ్రీనివాస్ రెడ్డి,గొల్ల హన్మండ్లు, కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారాలు మహిళల ప్రతిభకు నిదర్శనం

- **జీవనది ఫౌండేషన్ పురస్కారాలతో మహిళలకు విశిష్ట గౌరవం**
- **జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ చైర్పర్సన్ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: –** జీవనది ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన పవిత్ర పుష్కర నదుల పురస్కారాలు 2025 కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశేష సాధనలు సాధించిన మహిళలకు గౌరవ పూర్వకంగా పురస్కారాలు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ చైర్పర్సన్, కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

**మహిళా సాధికారతకు సాక్ష్యం**

కళ, సాహిత్యం, ఆరోగ్యం, సామాజిక సేవ వంటి వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన మహిళలను ఈ కార్యక్రమంలో గుర్తించారు. వారి సాధనలకు గుర్తింపుగా జీవనది ఫౌండేషన్ పురస్కారాలు అందజేయడం జరిగింది.

**మహిళలు నేటి సమాజానికి మార్గదర్శకులు**

ఈ సందర్భంగా శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డ"మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకుంటూ, సమాజానికి నాయకత్వం వహిస్తున్నారు. అటువంటి ప్రతిభావంతులను గుర్తించి సత్కరించడం మనందరి కర్తవ్యమని ప్రసంగించారు. జీవనది ఫౌండేషన్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాలను కూడా వారు ప్రశంసించారు. గౌరవ అతిథులు, ప్రతిభావంతుల సమ్మేళనం ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, సామాజిక సేవా సంస్థల నాయకులు, పురస్కార గ్రహీతలు మరియు అనేక ప్రముఖులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి సాధనలు సమాజంలో మహిళల స్థానమేమిటో మరోసారి నిరూపించాయి.

# సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశపట్టడం శుభపరిణామం

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం కొల్చారం :** జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్ లో విస్తృతంగా పర్యటించి స్వయంగా కలెక్టర్ సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గరాజు, కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతోమేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామన్ని సందర్శించడానికి రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారు స్వయంగా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎల్ఎం షాపింగ్ మాల్ ముందు ట్రాఫిక్ అంతరాయం

- **జనం కు ఇక్కట్లు...చూసి చూడనట్లుగా పోలీసు అధికారులు**




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలో రామయ్య గూడా రోడ్ లో జెఎంఎల్ షాపింగ్ మాల్ ముందు ఇష్టారీతిగా వాహనాలు పార్కింగ్ చేయడంతో ఉండడంతో ప్రజలకు రాకపోక సౌకర్యానికి అంతరాయం ఏర్పడుతుందని బాటసారులు వాపోతున్నారు. రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్న అహంకారంతో మమ్ములను ఎవరో అడిగేవారు లేరని ఇష్టరాజ్యంగా యాజమాన్యం ప్రవర్తిస్తుందని ప్రజలు వాపోతున్నారు. జేఎంఎల్ షాప్ ముందు పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్డు ముందు పార్క్ చేయడం ఇబ్బంది జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదవారి షాపు ముందు వాహనాలు నిలిపి ఉంచితే ట్రాఫిక్ పోలీసులు వచ్చి హంగమ చేస్తారు. అదే పెద్ద షాపింగ్ మాల్ వద్ద చేస్తే పోలీసులు ఎక్కడున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, స్పందించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## జేఎల్ఎం షాపింగ్ మాల్ పై జిల్లా అధికారులకు ఫిర్యాదు

- **తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘణపురం శ్రీనివాస్**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలో జేఎల్ఎం షాపింగ్ మాల్ వలన ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘణపురం శ్రీనివాస్ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల నాలుగవ తేదీన వికారాబాద్ పట్టణంలో ప్రారంభమైన జేఎల్ఎం షాపింగ్ మాల్ మోసపూరితమైన ప్రకటన చేయటం సరైనది కాదని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా షాపింగ్ మాల్ ముందు ఉన్నటువంటి ప్రధాన రహదారి పార్కింగ్ ద్వారా సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. షాపింగ్ మాల్ ముందే పార్కింగ్ కాకుండా ఇతర షాపులో ముందు కూడా పార్కింగ్ చేయడంతో పాటు రాకపోకలు కొనసాగిస్తున్న వాహనదారులకు ఇబ్బంది కలగడం జరుగుతుందన్నారు. పార్కింగ్ చేసే సమయంలో ప్రధానంగా రోడ్డుపైనే పార్కింగ్ చేయడం జరుగుతుందన్నారు. రోడ్డుపై పార్కింగ్ చేయడం ద్వారా రోడ్డు వెంబడి ప్రయాణించే ప్రయాణికులకు తీవ్ర సమస్య తలెత్తుతుందన్నారు. ఈ సమస్యపై అధికారులు చర్యలు తీసుకోకపోతే ముందు ముందు పరిణామాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని ఆయన తెలిపారు.

## గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించాలి

- **ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**
- **టిడబ్ల్యూజెఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్**



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** రాష్ట్రంలో పనిచేస్తున్న గిరిజన వర్కింగ్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించి శిక్షణ పత్రాలు అందచేయాలనీ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజెఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భగవాన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో కలెక్టర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు. గత ప్రభుత్వం దళిత జర్నలిస్ట్, మహిళా జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించి, శిక్షణ పత్రాన్ని అందచేశారు. అదే తరహాలో గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించి నేటికీ శిక్షణ తరగతులు నిర్వహించలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించి పత్రాలు అందచేయాలనీ కోరారు. దానితో పాటుగా ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్నా వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. రాజీవ్ గాంధీ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకున్న గిరిజన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరారు. గిరిజన జర్నలిస్ట్ ల పిల్లలకు ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావుడ్యా రాము నాయక్, జిల్లా అధ్యక్షుడు తేజవత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గుగులోత్ మహేందర్, నాయకులు శ్రీనివాస్ నాయక్, నర్సింహా నాయక్, మోహన్ నాయక్, తాటి సుదర్శన్, తిరుపతి నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్,ఈసం సురేష్, శ్రీ కుమార్, ప్రవీణ్, ఈసం నరేష్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ కు ఘన సన్మానం



**చట్టం, భైంసా :** హైదరాబాద్ మహానగరంలో ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారంలో భాగంగా భైంసా పట్టణానికి చెందిన మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు భీమ్రావు డోంగ్రి అద్దంకి దయాకర్ ప్రమాణ స్వీకార అనంతరం వారి దంపతులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాన్ని గుర్తించి గతంలో మాల మహానాడు పక్షాన తమదైన శైలిలో అద్దంకి దయాకర్ ఎన్నో పోరాటాలు చేసినందుకు ఎమ్మెల్సీ పదవిని ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మర్చిపోలేని మాల మహానాడు పోరాటం కోసం మరిన్ని సేవలు చేయాలని కోరుతూ వారికి తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు అద్దంకి దగ్గరకు గత కొన్ని సంవత్సరాల నుండి ఎవరు గుర్తించక పోతే ఒక సీనియర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీలోని ఉంటూ పని చేసిన సమాజ సేవలు మర్చిపోకుండా మంచి గుర్తింపు ఇచ్చిన ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రివర్గానికి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కపిల్, శ్రావణ్, భైంసా పట్టణానికి చెందిన మాల మహానాడు ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో సోమవారం నాడు బిచ్కుంద మార్కెట్ యాడ్ లో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు మరియు సొసైటీ చైర్మన్ బాలు తో కలిసి వరి పంట కొనుగోలు కేంద్రం ప్రారంభించారు అనంతరం ఏఎంసీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు 2320 రూపాయలు ఉన్నది కావున రైతులందరూ సొసైటీకి అమ్ముకోవాలని రైతులందరికీ విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో బిచ్కుంద మఠాధిపతి శ్రీ సోమలింగ శివాచార్య మహారాజ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున అప్ప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్, బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్పల్లి గంగాధర్ , డెలికేట్ విట్టల్ రెడ్డి, సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, పుల్కల్ మాజీ సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, బిచ్కుంద మండల యూత్ అధ్యక్షుడు అనిల్ పటేల్, బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాహిల్ షెట్కర్, సిద్ధప్ప పటేల్, గుండెకల్లు రాజు పటేల్, మైనార్టీ నాయకుడు పాషా సెట్, ఖలీల్, సొసైటీ వైస్ చైర్మన్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, మునీర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభించిన సీఐ జగడం నరేష్




**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో కమ్యూనిటీ సెంటర్ తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ కామారెడ్డి సహకారంతో బిచ్కుంద మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున కమిటీ మీడియేషన్ సెంటర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగడం నరేష్ గారు ప్రారంభించారు. కమ్యూనిటీ మెడిసిన్ సెంటర్ అనగా కుటుంబ సమస్యలు, ఆస్తితగాదాలు ,ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా మండలంలోని ఎలాంటి సివిల్ కేసులు ఉన్న పరిష్కరించే విధంగా మండలానికి నలుగురు కమ్యూనిటీ మెడియేషన్ వాలంటరీలో వజిత్ హుస్సేన్, శైలేష్, రిజ్వానా కస్మి , హుండే బసవరాజ్ , నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిచ్కుంద తహసిల్దార్. సబ్ ఇన్స్పెక్టర్ A మోహన్ రెడ్డి, అడ్వకేట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏ విట్టల్ రావు, మల్లేశ్వర్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభించిన మద్నూర్ ఎస్సై విజయ్ కొండ



**చట్టం మద్నూర్ ;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో కమ్యూనిటీ మెడిటేషన్ సెంటర్ ను సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎస్సై కొండ విజయ్ ప్రారంభించారు అందులో భాగంగా స్థానిక ఎస్సై మాట్లాడుతూ కమ్యూనిటీ మిడియేషన్ సెంటర్ అనగా కుటుంబ సమస్యలు ఆస్తి తగాదాలు ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా మండలానికి ఇద్దరు కమ్యూనిటీ మీడియేషన్ వాలంటరీగా అర్యవైష్యులు ఉద్తావర్ సురేష్ మోరే అశోక్ ను నియమించడం జరిగిందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మండల అధికారిని రాణి సెక్రెటరీ గ్రామ పంచాయతీ సెక్రెటరీ సందీప్ గ్రామ స్తులు గ్రామ పెదాలు తదితరులు పాల్గొన్నారు

## వరి, సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే...



**చట్టం మద్నూర్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం డోంగ్లి మండలంలో సొసైటీలో వరి, సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు డోంగ్లి సొసైటీ చైర్మన్ రామ్ పటేల్ కలిసి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. డోంగ్లీ మండలానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, ఉమాకాంత్ పటేల్ , నాగేష్ పటేల్ ,వసంతరావు పటేల్, సాయి పటేల్, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం, నర్సాపూర్ :** నిర్మల్ జిల్లా నర్సాపూర్ G మండలంలోని గొల్లమాడ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ చెన్న మహేష్ ఇటీవలే అనారోగ్యానికి గురై చికిత్స పొందున్న విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ వారి యోగక్షేమాలు తెలుసుకొని పరామర్శించారు. ఏమి కాదు నీ వెంట నేనుంటా అంటూ మన ధైర్యాన్ని అందించి ఏమైనా ఇబ్బంది వస్తే సమస్యలు కలిగిన నేరుగా నాకు చరవాణి ద్వారా మాట్లాడవచ్చని తెలిపారు. విరి వెంట బిజెపి పార్టీ కార్యకర్తలు బంధువులు తదితరులు ఉన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
మంగళవారం
08.04.2025


# ప్రజావాణి సమస్యలను నిర్ణీత గడవులోగా పరిష్కరించండి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి;** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు మండల ప్రత్యేక అధికారులంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అందజేయాలన్నారు. నూతన పథకాలు అమలు, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎంపీడీవో కార్యాలయాలలో ఆఫ్ లైన్ విధానంలోనూ దరఖాస్తులను స్వీకరించాలని, దరఖాస్తుదారులకు రసీదును ఇవ్వాలన్నారు. స్వయం ఉపాధికై రాజీవ్ యువ వికాసం పథకానికి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన సన్నబియ్యం పంపిణీ పథకానికి సంబంధించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10:30 నుంచి 11:00 గంటల వరకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం టెలిఫోన్ ప్రజావాణి ద్వారా 10 మంది దరఖాస్తుదారులు తమ అర్జీలను సమర్పించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభోత్సవం



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ, హైదరాబాద్ డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ కామారెడ్డి సహకారంతో గాంధారి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం రోజు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను గాంధారి ఎస్సై ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ రేణుకచవన్, ఎంపీడీవో రాజేశ్వర్, పంచాయత్ సెక్రెటరీ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఏలాంటి సివిల్ కేసులో ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. కమ్యూనిటీ మీడియేషన్ మెంబర్స్ వడ్ల ప్రకాష్9441202783, జాదవ్ కళ్యాణ్9533311558, గోనె విష్ణు 9848986790, ఎన్. గణేష్ 9440890520 సంప్రదించగలరు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ విస్తృత తనిఖీ

- **రోగులకు వైద్యులు మెరుగైన చికిత్సలు అందించాలి**
- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్య సిబ్బందికి హెచ్చరిక జారి**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ మాత, శిశు సంరక్షణ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎస్ఎన్ సియు, పోస్ట్ ఆపరేషన్, ఇంజక్షన్ వార్డులను పరిశీలించి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వైద్య చికిత్సలు, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను సంఖ్యను పెంచాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవుట్ పోస్ట్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రోగులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆసుపత్రి వైద్యులు డా. సరోజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పని భారం తగ్గించాలని ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి



**చట్టం:శంకరపట్నం :** శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ కు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో పంచాయతీ కార్యదర్శులకు అదనపు బారం పడుతుందని తెలిపారు. వేసవికాలంలో నీటి నిర్వహణ మరియు పైప్ లైన్ మరమ్మతులు, ఉపాధి హామీ పనుల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాసం, ఇంటి పనుల వసూలు తదితర పనుల భారం పడుతుందని, ఈ రేషన్ కార్డు సర్వేపై మినహాయింపు కల్పించాలని కోరుతూ ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# డిగ్రీ విద్యార్థుల ప్రత్యేక శిబిర ప్రారంభం




**చట్టం బిచ్కుంద :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ )బిచ్కుంద ఎన్ఎస్ఎస్ యూనిట్ I & II ఆధ్వర్యంలో పుల్కల్ మరియు పెద్దదేవడ గ్రామంలో ప్రత్యేక శిబిరం నేటి నుండి తేదీ 13 /04 /25 వరకు నిర్వహిస్తున్నారని పుల్కల్ గ్రామంలోని రైతు వేదిక వద్ద ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. అశోక్ తెలిపారు. విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోపాటు సామాజిక సేవలు కూడా విద్యార్థి దశలోనే అలవర్చుకోవాలని జాతీయ సేవా పథకం( ఎన్ఎస్ఎస్) తో అది సాధ్యమవుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని వాలంటీర్లను సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. వెంకటేశం మరియు వై. సంజీవరెడ్డి అధ్యాపక బృందం వాలంటీర్లు పాల్గొన్నారు

# లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే బాన్సువాడ సబ్ కలెక్టర్



**చట్టం జుక్కల్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మరియు బాన్సువాడ సబ్ కలెక్టర్ సోమవారం నియోజకవర్గంలోని డోంగ్లీ మండలం సిర్పూర్ గ్రామంలో సన్న బియ్యం లబ్దిదారుడి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. సన్న బియ్యంతో వండిన భోజనం ఎలా ఉందని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు వస్తున్నాయా అంటూ ఆరా తీశారు. ప్రజాప్రభుత్వం పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇచ్చి వారి కడుపు నింపుతుందని ఎమ్మెల్యే అన్నారు. సంపన్నులు తినే సన్న బియ్యాన్ని సామాన్యులకు ఉచితంగా పంపిణీ చేయడంతో ఊరూరా సంబురాలు చేసుకుంటున్నారని చెప్పారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే వాటిని తినడానికి ఎవరూ ఆసక్తి చూపేవారు కాదని తెలిపారు. పథకం పక్క దారి పట్టి దళారులు, మిల్లర్లు లబ్ది పొందేవారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కొత్తగడి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికరాబాద్ జిల్లా కలెక్టర్ ను అదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్సీఎస్టీ బాలికలను కులం పేరుతో దూషించి దాడి చేసిన వికారాబాద్ జిల్లా కొత్త గడి సొషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలతను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్, మానవ హక్కుల వేదిక, యంవి పౌండెషన్ సంస్థలు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేయగా స్పందించింన చైర్మన్ బక్కి వెంకటయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ పొన్ చెసి బాలికల పై దాడి సంఘటన వివరాలను తెలుసుకొని బాలికల పై దాడి చేసి, కులం పేరుతో అవమానించి న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.సస్పెండ్ చెసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియేషన్ సెంటర్ ద్వారా వివాదాలు పరిష్కారం...

- **సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్..**




**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** వివాదాల పరిష్కారమే మార్గం,గ్రామాల్లో ఏర్పడే చిన్న చిన్న సమస్యలను కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ద్వారా పరిష్కరించుకోవాలని, సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ సూచించారు. సోమవారం సదాశివ నగర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. గతంలో సబ్ డివిజన్ స్థాయిలో ఉండే ఈ సెంటర్లను, ఇక మండల స్థాయికి ఏర్పాటు చేసి ప్రజలకు మేలు జరిగేలా న్యాయస్థానాలు చర్యలు తీసుకున్నాయని ఆయన వివరించారు. గ్రామాల్లో ఏర్పడే తగాదాలను ఈ సెంటర్ ద్వారా ఇరు వర్గాలతో చర్చించి, శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పడే వివాదాలు రాజీ మార్గం ద్వారానే పరిష్కరించుకుంటే బాగుంటుందన్నారు. ఈ సెంటర్ ద్వారా సాధ్యమైనంతవరకు అధికారికంగా గ్రామాల్లో ఏర్పడే వివాదాలను పరిష్కరించుకోవడానికి మంచి అవకాశం ఉందన్న అన్నారు. ఈ సెంటర్ నెలకొల్పడం ఎంతో అభినందనీయం అన్నారు. మండల పంచాయతీ అధికారి సురేందర్ మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకే గ్రామపంచాయతీలో గదిని కేటాయించామన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ భవనాలు ఉంటే అందులోకి మారుస్తామన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కమ్యూనిటీ వాలెంటర్ విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సభ్యులు షేక్ హలీముద్దీన్, అబ్దుల్ లతీఫ్, స్వప్న, సుజిత్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** మోమిన్పేట మండల అధికారికి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఓ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26వేల అమలు చెయ్యాలని, పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని ప్రమాద బీమా, ఇన్స్ రెన్స్ సౌకర్యం 10లక్షలు కల్పించాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు అంనాదంము రసయ్య, రాజు, ఖైరత్, శ్రీనివాస్, ఆనందం సంజీవులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# బిచ్కుందకు మున్సిపాలిటీ చేసినందుకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు ఘన సన్మానం ...



**చట్టం బిచ్కుంద:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ లేని ఏకైక నియోజకవర్గం జుక్కల్ మాత్రమే నని.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే బిచ్కుందను మున్సిపాలిటీ చేస్తానని తోట లక్ష్మీ కాంతారావు గారు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనతికాలంలోనే బిచ్కుందను మున్సిపాలిటీ చేయించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని, బిచ్కుంద ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చడంతో. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గారిని నేడు బిచ్కుందకు ఆహ్వానించి గజ మాలలతో ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించడం జరిగింది. దశాబ్దాలుగా ఏ నాయకుడుకి సాధ్యం కానిది కేవలం పదిహేను నెలల్లోనే చేసి చూపించిన దమ్మున్న నాయకుడు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. అనంతరం మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున అప్ప , మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత, బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, పట్టణ అధ్యక్షుడు సాయిల్ రమేష్ సెట్, డెలికేట్ విట్టల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అనిల్ పటేల్, మండల ఉపాధ్యక్షుడు రవి పటేల్, మార్కెట్ డైరెక్టర్ అశోక్, మైనార్టీ నాయకులు ఖలీల్, మునీర్, జలీల్ దవతాపూర్, సీమ గంగారం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు

# నూతనంగా రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

- **సన్న బియ్యం పథకాన్ని ఆరంభించిన 24 గంటలు రేషన్ షాప్ ఏర్పాటు**




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5, 6వ వార్డులైన కృష్ణకాలనీ, యాదవ నగర్ కాలనీ వాసులు గత ఎనిమిదేళ్లుగా ఎదుర్కొంటున్న రేషన్ షాపు సమస్యను స్థానిక మాజీ కౌన్సిలర్ ఉడుత సరోజన, రాజమల్లు చౌరవతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి యాదవనగర్ కాలనీలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ఉన్న సందర్భంలో తీసుకువచ్చారు. దీంతో, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. 24 గంటలు తిరగకముందే రెడ్డికాలనీ, ఎల్బి నగర్ లో ఉన్నటువంటి రేషన్ షాపు ను కృష్ణకాలనీలో ప్రారంభించారు. దీంతో, కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేసి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువ కవి సామల ఫణికుమార్‌కు ఉగాది పురస్కారం



**చట్టం, బాసర :** యువ కవి బాసర బాసర రాజీవ్ గాంధీ శాసన సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి సామల ఫణికుమార్‌కు సాహిత్య రంగంలో చేసిన విశిష్ట కృషికి గానూ "శ్రీ విశ్వావసునామ ఉగాది పురస్కారం" లభించింది. ఈ పురస్కారాన్ని తెలంగాణలోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్ర భారతిలో విపంచి ఫౌండేషన్ - తెలంగాణ వారు 2025 ఏప్రిల్ 7న ఘనంగా ప్రదానం చేశారు. పురస్కార ప్రదాన కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డా. ఏనుగు నరసింహా రెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, సలహాదారులు అందోజు నాగభూషణం, కూరెళ్ళ నరసింహచారి పాల్గొని ఫణికుమార్‌ను మెమోటో శాలువాతో ఘనంగా సత్కరించి ప్రశంసించారు బాసర త్రిబుల్ ఐటీ ఫణి కుమార్ కు విద్య అందించిన ప్రొఫెసర్లు తోటి మిత్రులు బంధువులు కళాశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు.


# న్యూట్రిషన్ కిట్లు అందజేత



**చట్టం:శంకరపట్నం :** శంకరపట్నం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో నిక్సై పోషణ్ కార్యక్రమంలో భాగంగా 15 మంది టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లు అందజేసినట్లు మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ తెలిపారు. న్యూట్రిషన్ కిట్ లో వేరుశనగ, మైసూర్ పప్పు, కందిపప్పు, పెసరి పప్పు, బియ్యం, పల్లి నూనె వంటి వస్తువులు ఉంటాయని వివరించారు.ఇవే కాకుండా ట్రీట్మెంట్ తీసుకుంటున్న టీబీ పేషెంట్లకు ప్రతి నెల 1000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పేషెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

- **సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జీలు మొత్తం 54 వచ్చాయి. అర్జీదారులకు న్యాయం చేసి తిరిగి అర్జీ పెట్టుకోకుండా పని చెయ్యాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా .....



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు ఈనెల 9 తేదీన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్లేస్మెంట్ సెల్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ జాబ్ మేళాలో "ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీలో జూనియర్ ట్రైనీ ఉద్యోగాలకు" ఎంపిక జరుగుతుందని తెలిపారు. కెమిస్ట్రీ ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా చదివి 2021, 2022 ,2023, 2024 లలో బీఎస్సీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులు అన్నారు. ప్రస్తుతం బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా హాజరు కావచ్చు అని తెలిపారు. అర్హత కల విద్యార్థులు ఈనెల 9న ఉదయం 10 గంటలకు బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో జరిగే జాబ్ మేళాకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని బిచ్కుంద, జుక్కల్,మద్నూర్ ప్రాంత పరిధిలోని సైన్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి



**చట్టం, లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని ధర్మోర, వట్టోలి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని ముథోల్ నియోజకవర్గ ఇంచార్జీ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ రావు పటేల్ ఆదేశానుసారం మంగళవారం ఉదయం 9గంటలకు నిర్వహించబోతున్నాం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ ఇన్చార్జిలు కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి లోకేశ్వరం మండల ఇన్చార్జి రామేశ్వర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు విచ్చేస్తున్నారు. కావున లోకేశ్వరం మండలంలోని కార్యకర్తలు, వివిధ శాఖల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు లు సీనియర్ నాయకులు అందరూ భారీ ఎత్తున హాజరై జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గడ్డం సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మాచారెడ్డి కల్లు డిపోకు తాళం వేసిన పోలీసులు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** గజ్యా నాయక్ తండా లోని కల్లు దుకాణం పై కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి తాళం వేశారు. కల్లు దుకాణం లోకి మైనర్లు రాకుండా చూడాలని, కల్లు దుకాణం లోపల, బయట సీసీ కెమెరాలు అమర్చాలని ఎన్ని సార్లు చెప్పినా వినిపించుకోకుండా పెడచెవిన పెట్టడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మధ్యాహ్నం చౌరస్తా లో సీసీ కెమెరాలు ప్రారంభించిన అనంతరం కల్లు డిపో కు వెళ్లారు. కల్లు విక్రేత ను బయటకు పంపి తాళాలు వేశారు. విషయం తెలుసుకున్న ముస్తేదార్లు ఆగమేఘాల మీద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కల్లు ప్రియులు మాత్రం కల్లు కోసం తల్లడిల్లారు

## తాళం వేసిన రెండు ఇండ్లలో చోరీ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామంలో తాళం వేసిన రెండిండ్లలో దొంగలు చొరబడి నగదు, బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారు. ఎర్రగొల్ల నడిపి సాయిలు తన భార్యతో కలిసి శనివారం రాత్రి 10 గంటలకు ఇంటికి తాళం వేసి కొడుకు ఇంట్లో పడుకున్నారు. తిరిగి ఉదయం 6 గంటలకు ఇంటికి రాగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి అందులోనుండి మూడు తులాల బంగారం పుస్తెలతాడు 20వేల నగదు అపహరించుకుపోయారు. అదే గ్రామానికి చెందిన భువనగిరి రాజు ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డట్లు ఫిర్యాదు చేయగా మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు

## కామారెడ్డిలో ఒకరి ఆత్మహత్య...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** భార్య కాపురానికి రావడం లేదని మనోవేదన చెందిన ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, మృతుని సోదరుడు యాదగిరి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇందిరానగర్ కాలనీకి చెందిన బోదాసు రాజు (35)కు 13 సంవత్సరాల కిందట లక్ష్మీ అనే మహిళతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం కలగగా ఆ తర్వాత సంసార విషయంలో భార్యాభర్తల మధ్య గొడవలతో అతని భార్య లక్ష్మి అతన్ని వదిలి తల్లి ఇంటి వద్దనే ఉంటుంది. దీంతో మద్యానికి బానిస అయిన రాజు ఆదివారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం గమనించిన అతని అన్న యాదగిరి తన తమ్ముడు రాజు అతని భార్య కాపురానికి రావడం లేదనే ఉద్దేశంతో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయినట్లుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వివరించారు.

## భూ కబ్జాదారులకు బుద్ధి చెప్పండి



**చట్టం, కమలాపూర్ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల వ్యాప్తంగా అనేక అక్రమాలు జరుగుతున్నాయని అంబాల మర్రిపల్లిగూడెం శనిగరం వాగులు పారే ప్రతి గ్రామాల నుండి ఇసుక యదేచ్ఛగా దళారులు ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నారని అక్రమ ఇసుక రవాణా చేసే ఎంతటి వ్యక్తులనైనా కఠినంగా శిక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటు ఝాన్సీ రవీందర్ ఫిర్యాదు చేశారు. పంగిడి పెల్లి గుండెడు గ్రామాలలో క్వారీ ద్వారా అక్రమ మైనింగ్ మాఫియా నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ చేస్తూ చుట్టుపక్కల పొలాల రైతులను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నారని, రైతులు ఎంత ప్రతిఘటించిన అక్రమ మైనింగ్ ను కొనసాగిస్తున్నారని, కమలాపూర్ లో మండల వ్యాప్తంగా మరీ ముఖ్యంగా కమలాపూర్ మండల కేంద్రంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములను కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి అక్రమ రియల్ ఎస్టేట్ ద్వారా నిర్మాణాలు చేస్తూ భూములను ఇళ్లను అధిక ధరలకు అమ్ముకుంటున్నారని అనతి కాలంలోనే రియాల్టర్ వ్యాపారుగా కొనసాగుతూ ఉన్నారని ఇలా ఏ ఏ వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారో వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కమలాపూర్ మండలానికి మంజూరైన 450 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా చేపట్టడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## ఆర్టిఐ గ్రామకన్వీనర్ గా శ్రీకాంత్ నియామకం



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ/గోరుకొత్తపల్లి, మండలం/రామగుండాలపల్లి, గ్రామానికి చెందిన యునైటెడ్ ఫోరంఫర్ ఆర్టిఐ, (యు ఎఫ్) గ్రామ కన్వీనర్ గా మామిడి శ్రీకాంత్ నియమించినట్లు ఆర్టిఐ మండల కన్వీనర్ మాసు రాజు తెలిపారు, శ్రీకాంత్ మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు వెలికి తీసేందుకు సమాచార హక్కు చట్టం ఒక బ్రహ్మాస్త్రం లాగా ఉపయోగపడుతుందని అవినీతి అధికారులను ప్రశ్నించే గొంతుకనై పనిచేస్తానని, నన్ను ఎన్నిక చేసినందుకు మండల కన్వీనర్,కు జిల్లా కమిటీకి మండల కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత



**చట్టం, బైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కుబీర్ మండలం లోని సంగ్వి గ్రామానికి చెందిన గడ్డాం గంగా బాయి సోమవారం ముఖ్యమంత్రి సహాయనిది నుండి 60 వేల రూపాయల చెక్కు రావడం జరిగింది ఇట్టి చెక్కును బాధితురాలుని అందించిన ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ వారితో పాటు కుబీర్ మండలం మాజీ జడ్పీటీసీ, కుబీర్ మండలం అధ్యక్షులు బషీర్, ముథోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి, చొండి రావి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 202425 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సి ఏం ఆర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ నెల 15 నుండి ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని, వరి కొనుగోళ్ళ పై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండ నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, 11 కేంద్రాలు సన్నాలు, 117 దొడ్డు రకాలు కొనుగోలు కు సిద్దంగా ఉండాలన్నారు. సుమారుగా 1,90,000 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం వరి 10,000 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి వస్తుందని, ఏప్రిల్ చివరి వారము వరకు వరి ధాన్యం వచ్చే సూచనలు ఉన్నందున ముందస్తుగానే సెంటర్లు ఓపెన్ చేస్తునట్లు తెలిపారు. ఐ కే పి సెంటర్ల కు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగితుందని, ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ధాన్యం డెలివరీపై రైస్ మిల్లర్ల తో సమావేశమయ్యారు. నాణ్యమైన సీఎంఆర్ రైసును అందజేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు బియ్యాని అందజేయాలన్నారు. సన్న బియ్యముతో పాటుగా 202324 సంవత్సరం రబీకి సంబంధించిన బియ్యాన్ని కూడా అందజేయాలని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.యస్.ఓ మోహన్ బాబు, డి.యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాష్ గుప్తా, బాలేశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## దళితులతో కలిసి వారి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన షబ్బీర్ అలీ...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** మాచారెడ్డి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై, అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసి దళితులతో సహపంక్తి భోజనం చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈరోజు నేను పుట్టిన గ్రామంలో దళితుని ఇంట్లో అన్నం తింటుంటే నా సొంతింట్లో తిన్నట్టు అనిపిస్తుంది.ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగనివ్వొద్దు. గోదాముల నుంచి బియ్యం రవాణా, రేషన్ షాపుల నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేయాలి అని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులుంటే పరిష్కరించాలి. ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరేలా చర్యలు తీసుకోవాలి. డీలర్లుగానీ, అధికారులు గానీ ఏమైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. కోట్లు పెట్టి దొడ్డు బియ్యం పంపిణీ చేసిన అది పక్కదారీ పట్టింది. ఇప్పుడు రూ.13వేల కోట్లు వెచ్చించి 30 లక్షల టన్నుల సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సభ్యుల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన పేదలందరినీ లబ్ధిదారులుగా నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదునపు కలెక్టర్ విక్టర్ . ఆర్డీవో. ఎమ్మార్వో ఎంపీడీవో. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

- **టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి,సుధాకర్**



**చట్టం /పరకాల :** ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో గల ఉద్యోగుల విశ్రాంతి భవనంలో టీయూడబ్ల్యూజేహనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు.రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలు పరిచేలా కృషి చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేరాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి, బోజ శ్రీనివాస్ రెడ్డి,అంకేశ్వరపు ఐలయ్య, సాక్షి రాజు. భాస్కర్,పిసిడబ్ల్యూసిఈఓ పాషా,రమేష్, బాషుమియా, రవీందర్,చొక్కారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు



**చట్టం / పరకాల ;** తల్లి జ్ఞాపకార్ధంగా పేదల దహార్తి కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కుమారులు వివరాల్లోకి వెళితే శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన చిట్టి రెడ్డి విజయలక్ష్మి అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో కృంగిపోయిన ఆ కుటుంబం తల్లి జ్ఞాపకాలు, మధురస్మృతులు మర్చిపోలేని చిట్టి రెడ్డి విజయ్, అజయ్ ఇద్దరు కుమారులు గ్రామంలో తన తల్లి పేరున సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆటో వాలకి, కూలీలకు,ప్రయాణికులు, పేదల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు ప్రతిరోజు 200 నుండి 400 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేశారు అనంతరం విజయలక్ష్మి కుమారుడు చిట్టి రెడ్డి విజయ్, అజయ్ మాట్లాడుతూ మా తల్లి పేరు నా సేవా కార్యక్రమం చలివేంద్రంతో ఆగేది కాదు అని పేదల పిల్లల చదువు,గ్రామ అభివృద్ధి లో,చిన్నపిల్లల ఆపరేషన్ల విషయంలో ఎప్పుడు నేను ముందుంటానని అన్నారు నేను పుట్టిన ఊరు నా కన్నతల్లి తో సమానం అని నా ఊరు రుణం తీర్చుకోవడంలో తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గజ్జి ఐలయ్య,చిట్టి రెడ్డి జంగారెడ్డి,చల్లరాజిరెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, గుర్రం రమేష్, జలంధర్ రెడ్డి, ఉమ్మడి రమేష్, భద్రయ్య నాలుక వెంకటేష్, సురేందర్, అంకెశ్వర మొగిలి, బోయిన అశోక్ బోయిన ఓదెలు బోయిని పైడి, బగ్గి పైడి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్

- **రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర**



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం నీలా, పేపర్ మిల్, కందకుర్తి గ్రామాలలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొబిల్ ఖాన్ మాట్లాడుతూ మనదేశంలో అప్రజా స్వామీక నియంత్రత్వ పాలన కొనసాగిస్తున్నటువంటి బిజెపి పార్టీ విధానాలను ఎండగట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి. అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల సాయి రెడ్డి, ధనుంజయ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గైని కిరణ్, మోహన్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, జావీద్, నీల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోక్కుల సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు..

- **మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ..**



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** కేంద్రం,రాష్ట్రంలో బిజెపి పార్టీ ని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తోందని ఆయన విమర్శించారు. మాచారెడ్డిలో సోమవారం నిర్వహించిన జై బాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ.. రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టిందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రాజ్యాంగ పరిరక్షణతోనే దేశ మనుగడ సాధ్యమని, అందుకే గాంధేయ మార్గంలో గ్రామగ్రామాన పాదయాత్రలు చేపట్టి భారత రాజ్యాంగ విలువను చాటుతున్నామన్నారు.

## మున్సిపల్ కార్యాలయము, ఆద్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు..

- **కమిషనర్ సిహెచ్ వెంకటేష్**




**చట్టం /పరకాల;** పురపాలక సంఘం పరకాల యందు కార్యాలయ ఆద్వర్యంలో కమిషనర్ సిహెచ్ వెంకటేష్ చే పట్టణం లోని పాత మున్సిపల్ ఆఫీసు ముందు మరియు అంబేద్కర్ సెంటర్ యందు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో అధిక ఉష్ణోగ్రత తో ఎండ కాస్తున్నందున నిత్యం పట్టణనికి వివిధ మండలాలు, వివిధ గ్రామాల ప్రజలు అవసరాల నిమిత్రం ప్రతి రంగంపై ఆధారపడి రాక దికలు సాగిస్తున్న క్రమంలో ఎండ వేడిమికి ప్రజలు ఇచ్చింది పడకుండా ఉండుటకు వారి దాహార్జిని తీర్చుట కొరకు ఈ యొక్క చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించామన్నారు. అదేవిధంగా సామాజిక వెత్తలు, దాతలు, ఉదార స్వభావంతో పట్టణలలో అధిక సంఖ్యల చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ




**చట్టం /హనుమకొండ:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం గోడపత్రికలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిపాదిత నేపథ్యాలను దృష్టిలో ఉంచుకొని అవగాహన కార్యక్రమాలను అన్నిస్థాయిలో నిర్వహించుకోవాలని అధికారులను సూచించారు. పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ పక్షం 2025 ఏప్రిల్ 8 నుండి 22 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఆర్ యు వి ద్వారా మైనారిటీ యువతకు స్వయం ఉపాధి

- **ఈ నెల 14 లోపు దరఖాస్తులు చేసుకోవాలి**
- **పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి**



**చట్టం రామగుండం :** తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించబడిరదని పెద్దపల్లి జిల్లా ఇంటర్ `డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిలైట్ తెలిపారు. ఈ పథకానికి ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉందని తెలిపారు. గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో, స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ ల్కెసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పొరేషన్ ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ఈ ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్ లైన్ పోర్టల్ వెబ్ సైట్ లేదా సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన క్రైస్తవులకు గరిష్ఠంగా రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని, సహాయం కింద 70 నుంచి వంద శాతం సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రైస్తవలందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాస్టర్ బి.రవి పాల్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ జె.ప్రజార్షి, ఉపకోశాధికారి పాస్టర్ డి.గాబ్రియేల్, కార్యనిర్వాహక సభ్యులు పాస్టర్ రవి వర్మ, పాస్టర్ ఈ.థామస్, పాస్టర్ చందర్ పాల్, పాస్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విరిగిన స్తంభంతో... పొంచి ఉన్న ప్రమాదం

- **మరమ్మలు చేపట్టాలని కాలనీ వాసులు వేడుకోలు**
- **పద్మావతి కాలని శివం డిజిటల్ సమీపంలో సంఘటన**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:–** షాద్ నగర్ పట్టణం లోని పద్మావతి కాలనీలో శివం డిజిటల్స్ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోయి ప్రమాదకర స్థితికి చేరినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్ప గాలిలో కూడా ఈ స్తంభం కూలిపోయే అవకాశముందని వారు పేర్కొన్నారు. ఇది రోజు రోజుకు ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే స్థితికి చేరిందని ఆందోళన చెందుతున్నారు .ఈ సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటి వరకూ ఎలాంటి స్పందన రాలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో పెద్దలు, చిన్న చిన్న పిల్లలు ఆ మార్గంలో నడిచే అవకాశం ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలా వదిలేస్తే రేపు ఏదైనా ప్రాణనష్టం జరగకముందే అధికారులు స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు. వెంటనే స్పందించి స్తంభాన్ని మరమ్మతులు చేయించి, భద్రత కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గుర్తుతెలియని మహిళా మృతి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో గుర్తు తెలియని మహిళ వృత్తి చెందిన ఘటన చోటు చేసుకుంది. వికారాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు... ప్రతి రోజు భిక్షాటన చేసి కడుపు నింపుకొని జీవనం కొనసాగిస్తున్న గుర్తు తెలియని మహిళ వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న మున్సిపల్ సెట్టర్స్ దగ్గర చనిపోయి పడి ఉందని స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు వికారాబాద్ పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ గుర్తు తెలియని మహిళకు ఎడమ చేయలేదు. ఈ మహిళా గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు ఈ ఫోన్ నెంబర్లకు 8712670030, 8712670031 నెంబర్లకు సమాచారం తెలపాలని వికారాబాద్ పోలీసులు పేర్కొన్నారు.

# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం అబ్బాపూర్ (M) గ్రామానికి చెందిన బట్ట నరేష్(35) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నవీపేట్ ఎస్సై వినయ్ సోమవారం తెలిపారు. ఎస్సై వినయ్ తెలిపిన వివరాల ప్రకారం నవీపేట్ మండలం అప్పాపూర్ (M) గ్రామానికి చెందిన బట్ట నరేష్ తన అవసర నిమిత్తం తండ్రి వడ్డేన్నకు2500/రూ. ఇవ్వమని అడగగా తండ్రి ఒడ్డెన్న డబ్బులు లేవని చెప్పడంతో మనస్థాపం చెందిన బట్ట నరేష్ తమ బెడ్ రూమ్ లో తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య గౌతమి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# మనసున్న మహారాజు మక్కాన్‌సింగ్



**చట్టం రామగుండం :** రామగుండం శాసన సభ్యుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండం మహిళా గురుకుల కళాశాలను సందర్శించారు. కళాశాలలో విద్యార్థినులతో మాట్లాడి వారి చదువు ఏ విధంగా కొనసాగుతుందని అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో వారికి కావాల్సిన వసతులతో గురించి తెలుసుకున్నారు. అనంతరం గురుకులాల్లో సిఓఎ ఎగ్జామ్స్ జరుగగా, రాష్ట్ర వ్యాప్తంగా రామగుండం గురుకుల కళాశాలకు చెందిన కవ్వంపల్లి శ్రీ సత్య రాష్ట్ర వ్యాప్తంగా 8వ ర్యాంక్, బి.శ్రావ్య శ్రీ 17వ ర్యాంక్, పి.నక్షత్ర 30వ ర్యాంక్, పి.హారిప్రియ 89వ ర్యాంక్ సాధించడం పట్ల వారిని అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి హాస్టల్‌లో భోజన వసతులు ఏవిధంగా ఉన్నాయో తెలుసుకొని, వారితో కలిసి భోజనం చేశారు. కళాశాలలో వాటర్ సమస్య ఉందని, కళాశాలలో త్వరితగతిన బోర్ వేయాలని, మిషన్ భగీరథ వాటర్ పైప్‌లైన్ పూర్తి చేయాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కళాశాలకు 50 లీటర్ల ఫ్రిడ్జ్ అందజేయాలని, పేరంట్స్ కూర్చునేందుకు పేరంట్స్ వేయింటింగ్ హాల్, టాయిలెట్స్ కట్టించాలని, పూర్తి స్థాయిలో గురుకుల కళాశాలకు రంగులు వేయాలని, రామగుండం ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీకి ఫోన్‌లో సూచించారు. ఈ సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందని పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవిలకు తెలిపారు. అనంతరం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవితో మాట్లాడుతూ పిల్లలకు మరింత నాణ్యమైన విద్య అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. పిల్లల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కాస్మోటిక్ ఛార్జీలు, మెస్ ఛార్జీలు పెంచిన తరువాత మొదటి సారిగా రామగుండం గురుకుల కళాశాలను సందర్శించి, డబ్బులు అందుతున్నాయా అని పిల్లలను అడిగి తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని, సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వేస్తుందని, విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి విద్య గల నైపుణ్యంతో ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తోపాటు తహశీల్దార్ కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, దీటి బాలరాజు, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవి, పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్‌తోపాటు ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పేరంట్స్ కమిటీ నాయకులు తదితరులున్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే ఇక జైలుకే..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ ఐదుగురు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనాలు అదుపులో తీసుకొని, వారి కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఏసిపి ట్రాఫిక్ నిజామాబాద్ టి నారాయణ తెలిపారు. ఐదుగురు వాహన యజమానులకు జరిమానాలు విధించినట్లు చెప్పారు.ఎవరైనా మైనర్లు వాహనము నడిపితే వాహన యజమానులపై కేసు నమోదు చేసి సంబంధిత న్యాయస్థానంలో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును,రూ.25 వేల వరకు జరిమానా కూడా విధించబడుతుందని తెలిపారు. న్యాయస్థానాలు వాహన యజమానిపై 3 సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందన్నారు. మైనర్ కి 25 సంవత్సరాలు వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి వీలులేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

- **ఆచూకీ లభిస్తే షాద్నగర్ పోలీస్ స్టేషన్ ని సంప్రదించండి**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:–** పట్టణ శివారులో విషాదకర ఘటన ఒకటి చోటుచేసుకుంది. బుచ్చిగూడ అండర్‌పాస్ బ్రిడ్జి సమీపంలోని NH44 బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్డుపక్కన గల కానుక చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతుడు దాదాపు 3540 సంవత్సరాల వయస్సు కలిగిన మగవాడిగా అంచనా వేస్తున్నారు. ఈ వ్యక్తి ఎవరో తెలుసు కునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మృతుడిని గుర్తించినవారు లేదా తెలిసినవారు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు కోరుతున్నారు.మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు శ్రీ రాములు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ – 9666712683,సుశీల, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ - 8712568380,షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ - 8712663329 సంప్రదించాలని కోరారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం..

- **వైద్య శిబిరాన్ని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు**



**చట్టం కోరుట్ల :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ కింగ్స్ గార్డెన్లో కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జమాతే ఇస్లామి హిందూ గైనకాలజీ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు మునుముందు మరెన్నో నిర్వహించాలని కోరారు. ఎలాంటి అవసరం ఉన్నా తాను అన్ని విధాలా అండగా ఉంటానన్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి పేదవాడికి అందజేస్తున్నామని ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో రెండు కోట్ల రూపాయల వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు ఐఎంఏ ఇట్టి వైద్య శిబిరంలో కెమాంగ్స్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనుప్ రావు, ఐఎంఏ వైద్యులు డాక్టర్ అనుప్ రావు, డాక్టర్ రేగొండ రాజేష్, డాక్టర్ జోష్ణ, డాక్టర్ శృతి, డాక్టర్ అనురాధ జగదీశ్వర్, డాక్టర్ దీప్తి, డాక్టర్ అవినాష్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ వోడ్నాల నరేష్, డాక్టర్ ముక్క ఇంద్రనీల్, డాక్టర్ గీత ఇంద్రనీల్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ మహదేవ్, డాక్టర్ రమేష్, డాక్టర్ గంద్ర కేశవ అన్వేష్, డాక్టర్ మనోహర్, డాక్టర్ సోమేష్, కోరుట్ల పట్టణానికి చెందిన వైద్యులు మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు జమాతే ఇస్లామీ హిందూ ఉమెన్స్ వింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# SRNK డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల గురించి ఎమ్మెల్యే సమావేశం



**చట్టం మోస్రా :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని SRNK డిగ్రీ కళాశాలను సందర్శించి SRNK డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల కమిటీ సభ్యులు, అధ్యాపక బృందం, నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు SRNK డిగ్రీ కళాశాలలో SRNK డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణపై కమిటీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులతో చర్చించి ఈనెల 24వ తేదీన కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించాలని నిశ్చయించారు. ఈ సిల్వర్ జూబ్లీ వేడుకకు కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, కళాశాలలో విద్యను అభ్యసించి వివిధ హోదాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్న అందరూ తప్పకుండా హాజరై సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు

# కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

- **రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత**
- **రుణమాఫీ, రైతు భరోసా పూర్తిస్థాయిలో ఇవ్వాలని డిమాండ్**




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** రైతు రుణమాఫీ, రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు చేయనందుకు నిరసనగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ రైతు రక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు మా రెడ్డి రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని చెప్పారు. దీనివల్ల పంట రుణమాఫీ అవుతుందని భావించిన రైతులకు నిరాశే మిగిలింది అన్నారు. దీంతో బ్యాంకుల్లో పంట రుణాల భారం పెరిగిందన్నారు. దీనికి తోడు రైతు భరోసాను ఇప్పటివరకు పూర్తిగా రైతులకు చెల్లించలేదని వాపోయారు. వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి, భరోసా డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు నతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులకు అదనంగా అప్పులు ఇవ్వాలని హైకోర్టులో వేసిన కేసు తీర్పు ప్రతులను కలెక్టర్ కు అందజేశారు. సంబంధిత వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసి రైతులకు అధిక రుణాలు ఇప్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఏవి రవీందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజేశం, యాదనరావు సంతోష్ రెడ్డి. మధుసూధనరెడ్డి,మోత్కుపల్లి లక్ష్మయ్య, వెంకటరామిరెడ్డి, మోహన్ రెడ్డి, బిక్షపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ మందిరంలో పట్టాభిషేకం



**చట్టం మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామ మందిరంలో సోమవారం శ్రీరాముని పట్టాభిషేకం వేద పండితులు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస చారి మాట్లాడుతూ సాయంత్రం రామలక్ష్మణ, సీతా, హనుమాన్ విగ్రహాల ఊరేగింపు మోస్రా లోని ప్రధాన వీధుల గుండా డీజే భక్తి పాటలతో ఊరేగింపు నిర్వహించారు. హిందువుల ఐక్యతకు నిదర్శమని మోస్రా బజరంగ్దళ్ హిందూ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు తెలియజేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో బజరంగ్ దళ్ యూత్ సభ్యులు,హిందూ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు,మోస్రా విడిసి సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో మోస్రా మండల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు ఘనంగా బోనాల పండుగ



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలం అల్మాజీపూర్ గ్రామంలో సోమవారం ముత్యాల పోచమ్మ, & నల్లపోచమ్మ అమ్మ వార్లకు గ్రామ ప్రజలు ఘనంగా బోనాలు తీసి గ్రామ దేవతలకు మొక్కులు మొక్కుకున్నారు. పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను వేడుకున్నారు.అలాగే ఈ సందర్భంగా రేపు మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నమని వివిధ గ్రామాల కుస్తీ యోధులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం కమలాపూర్ లో ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధన మేరకు ఐకెపి అధికారులకు సహకరిస్తూ వారి వారి ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు ఐకెపి మహిళా సంఘాలకు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు తము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర (ఏ) గ్రేడ్ 2320 రూ.(బి) గ్రేడ్ 2300 రూ. సన్నాళ్లకు 500 రూపాయలు బోనస్ పొంది లాభాలను గడించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మాజీ ఎంపీపీ రాజేందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, ఏపీఓ భూమేష్ గౌడ్, మహిళా సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం చూపుడువేలును ధ్వంసం

- **దోషులను కఠినంగా శిక్షించాలి**
- **ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**



**చట్టం కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడువేలును ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్లలో పాత్రికేయులతో పేట భాస్కర్ మాట్లాడుతూ జగిత్యాల మండలం మోరపెల్లి గ్రామంలో మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ మోర్తాడ్ లక్ష్మినారాయణ, సజ్జు, నాయకులు షాహిద్, మహ్మద్ షేక్, గాలి నరేష్ తదితరులు ఉన్నారు

# ప్రతి గింజ ప్రభుత్వంమే కొంటుంది ...

- **మాజీ మంత్రి షబ్బీర్ అలీ..**



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొంటుందని రాష్ట్ర మాజీ మంత్రి ,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం మాచారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారుకొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొరత, ఇతరత్రా సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తుంది అన్నారు.ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం పై శాంతియుత ర్యాలీ




**చట్టం, శంషాబాద్:** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి నేపథ్యంలో సోమవారం శంషాబాద్ పట్టణంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో సిద్ధాంతి వాటర్ ట్యాంక్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ సంఘ సభ్యులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి ఆయనకు మౌన నివాళులు అర్పించి ఆయన మరణం పై విచారణ చేపట్టాలన్నారు. సంఘ నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యంబి చర్చ్ చైర్మన్ సామ్యూల్ ప్రసాద్, జిపి స్టీఫెన్, పవిత్ర సాగర్, గుంటి ప్రవీణ్ కుమార్, మైనార్టీ నాయకులు, మహమ్మద్ శుక్రుద్దీన్, జిపి కన్నా, జీపీ బాలసుందర్, మన్నే మధు, పాస్టర్ యోహాన్ రాజీవ్, శ్యామ్, మరియు శంషాబాద్ మండల వివిధ గ్రామాల పాస్టర్లరు యవనస్తులు, యవనస్తురాలు, సంఘ పెద్దలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నందిని సిధారెడ్డి "బందారం కథలు " ఆవిష్కరణ సభ

- **హాజరుకానున్న ప్రముఖ సంపాదకులు కె. శ్రీనివాస్**
- **ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్..**
- **పలువురు సాహితీ వేత్త లు.. కవులు, రచయితలు**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య ఆకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన "బందారం కథలు " పుస్తక ఆవిష్కరణ సభ మంగళవారం సాయంత్రం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి,తెరసం జిల్లా అధ్యక్షులు పొన్నాల బాలయ్య, గౌరవ అధ్యక్షులు తోట అశోక్, మరసం ఉపాధ్యక్షుడు అలాజ్ పూర్ శ్రీనివాస్ లు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వారు మాట్లాడారు.. మంగళవారం సాయంత్రం 4:30 కి ప్రారంభం అయ్యే ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిధిగా, పుస్తకావిష్కర్త గా ప్రముఖ పత్రికా సంపాదకులు, రచయిత కె. శ్రీనివాస్, పుస్తక రచయిత నందిని సిధారెడ్డి, శాసన మండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్, తదితరులు హాజరవుతున్నట్టు తెలిపారు. సభలో కవులు తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య, సిద్దెంకి యాదగిరి తదితరులు సందేశాలు ఇస్తారని తెలిపారు.. సభకు పలువురు సాహితీ ప్రముఖులు హాజరావుతారని తెలిపారు. కవులు, కళాకారులు, రచయితలు, సాహితీ ప్రియులు సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దాడి చేసిన కేసులో ఒకరి రిమాండ్..

**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** కిడ్నాప్ చేసిన తన కొడుకు ఆచూకీ చెప్పాలని ఓ తండ్రి మహిళపై దాడి చేశాడు. ఈ దాడిలో మహిళా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన గాంధారి మండలంలో చోటు చేసుకుంది. సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.గాంధారి మండలం చందానగర్ తండాకు చెందిన కేతావత్ పీరాజీ కొన్నేళ్లుగా హైదరాబాద్ లో ఉంటూ బేగంపేట లో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే ప్రాంతంలో అమీనా అనే మహిళ కూడా భిక్షాటన చేసేది. అయితే కొన్నిరోజుల నుంచి తన నాలుగేళ్ల కొడుకు కనిపించకపోవడంతో అమీనానే ఎత్తుకెళ్లిందని పీరాజీ అనుమానించాడు. దీంతో అమీనాను హైదరాబాద్ నుంచి మేడిపల్లి అటవీ ప్రాంతంలోకి తీసుకొచ్చి తన కొడుకు ఎక్కడ ఉన్నాడో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అమీనాపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో అమీనా కుడిచేయి విరిగిపోయి తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు గమనించి అంబులెన్స్ గాంధారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. సీఐ సంతోష్ కుమార్ ఎస్సై ఆంజనేయులు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి నిందితుడు పీరాజీని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని సీఐ తెలిపారు.

## ఐఎంఏ కోరుట్ల ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంప్



**చట్టం కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోషియేషన్ కోరుట్ల వారి ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంప్ కోరుట్ల పట్టణంలో ని కింగ్ గార్డన్స్ లో నిర్వహించారు. ఐఎంఏ కోరుట్ల వారి పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఈ కార్యక్రమాని కి హాజరై పట్టణ ప్రజలకు సేవలు చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వకారణం అన్నారు మెడికల్ క్యాంపులో పాల్గొన్న ప్రతిఒక్క డాక్టర్ కు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ వై స్వీటీ అనూఫ్, డాక్టర్ అనూఫ్ రావు, డాక్టర్ రేగొండ రాజేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోరుట్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలో కుస్తీ పోటీలు



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో శ్రీ రామనవమి సందర్భంగా గాంధారి మండల కేంద్రంలో నిర్వహించిన కుస్తీ పోటీలలో ప్రథమ బహుమతి ఐదు తులాల వెండి కడియాన్ని చంద్రాపురం వెంకట్ గౌడ్ స్పాన్సర్ చేసిన వెండి కడియం మల్లయోధునికి బహుకరిస్తున్న స్థానిక ఎస్సై ఆంజనేయులు. ఈ సందర్భంగా కుస్తీ పోటీలకు సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలు, అలాగే మమ్మాయి సంజయ్ యాదవ్ ఐదు తులాల వెండి కడియం ను బహుమతిగా అందించారు. నాలుగు తులాల వెండి కడియం ను తూర్పు రాజులు బహుమతిగా అందించారు. ఈ కుస్తీ పోటీల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పు రాజులు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, వీడీసీ సభ్యులు సాయిలు, రెడ్డి రాజు, షేక్ గౌస్, సంఘని బాబా వై గోపాల్, రామ్ కిషన్, నితిన్, కళాసుందర్, పున్న రాజయ్య, లచ్చయ్య, దొర్లు సాయిలు, దేని భాస్కర్, దేవి బాలయ్య, పైల్వాన్ రవి భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.స్వచ్ఛందంగా అందించిన గ్రామ పెద్దలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**చట్టం / పరకాల :** ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. సోమవారం పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో వారు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి 25 వేల మంది పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఆ సభను ఉద్దేశించే నేడు పరకాల పట్టణ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వార్డుల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మాజీ కౌన్సిలర్లు,మాజీ మార్కెట్ చైర్మన్లు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ 45 వ దినోత్సవం సందర్భంగా బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అతిపురాతన వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా డాక్టర్ రాచకొండ యాదగిరిబాబు పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపనకు పునాదులు వేసిన డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ దీన్ దయాల్ ఉపాధ్యాయ అటల్ జి ఎల్ కే అద్వానీ వాళ్ళు కష్టపడి చేసిన ఫలితం ఇప్పుడు పార్టీ ఇంత బలోపేతంగా తయారు అయింది అన్నారు అలాగే ప్రతి కార్యకర్త కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో రాగద్వేషాలు లేకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసి ప్రతి గ్రామ సచివాలయంపై బీజేపీ జెండా ఎగరేలా ప్రతి పట్టణంలోని మున్సిపాలిటీపై ఎగురవేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, అలాగే ఎంపిటిసి జడ్పిటిసీ మొదలగు అన్ని పదవులు బీజేపీ కైవసం అయ్యేలా ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం స్థానిక వెంకటేశ్వర ఆలయంలో స్థానిక శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఛాయ్ పై చర్చ నిర్వహించి పట్టణ ముఖ్యనాయకులు కార్యకర్తలు పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బీజేపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఇట్యాల నవీన్ కుమార్, చెట్ పల్లి సాగర్, జిల్లా నాయకులు సుధావేణి మహేష్, ఇందూరి తిరుమల వాసు, కస్తూరి లక్ష్మినారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు సిరిమల్ల ధనుంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు, జక్కుల జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు పెండెం గణేష్,మాడవేణి నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, కంతం ఉదయ్, ఓల్లోజీ నగేష్,ఎల్లాల నారాయణ రెడ్డి, కాలాల సాయిచంద్, పోతుగంటి శ్రీనివాస్ గౌడ్, బేక్కం అశోక్ , సాడిగే మహేష్, అక్కినపెల్లి వెంకటరమణ, రాధారపు సత్యనారాయణ, మిట్టపెల్లి రవీందర్, పట్టణ బూత్ అధ్యక్షులు వివిధ శక్తి కేంద్రాల ఇంచార్జీలు వివిధ మోర్చాల నాయకులు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొని ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి...

- **జిల్లా కలెక్టర్..**



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** కలెక్టరేట్ కార్యాలయం నందు సోమవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలకు గాను ఐకేపి 15, పి.ఏ.సి.ఎస్ 153 కేంద్రాలను ఏర్పాటు చేశామని మిగిలిన 278 కేంద్రాలను వెంటనే ప్రారంబిచుటకు అధికారులు చర్యలు చేపట్టాలి అని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ఇప్పటి వరకు 271 రైతుల నుండి 2958 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని అలాగే 45 లక్షల నగదును 31 రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రతి రైతుకు 24 గంటల్లో డబ్బులు తమ బ్యాంక్ ఖాతాలో పడేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించాడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సంకల్పం గొప్పది


- **పేదల కడుపు నింపడానికి సన్న బియ్యం పంపిణీ**
- **ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో పేదల ఆకలి నీ గుర్తించి ప్రతి ఒక్కరి కి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. భారతదేశం లోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ఇది ఒక చారిత్రాత్మక పథకం మన రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి నెల ఒక్క ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించటం జరుగుతుంది. త్వరలో సన్న బియ్యంతో పాటు 9 రకాలు సరుకులు పంపిణీ చేయటం జరుగుతుంది. మన రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి రేషన్ కార్డు దారు వాళ్ళు ఉన్నారు. దానిలో భాగంగా సుమారు 3 కోట్ల 10 లక్షల మందికి ఈ పథకం ద్వార లబ్ధి పొందుతారు. ఒక్కోకరికి 6 కిలోల సన్న బియ్యం అందించటానికి సుమరు 13 వేల 500 కోట్లు ఖర్చు అవుతుంది అని అన్నారు. గత ప్రభుత్వం అందజేసిన దొడ్డు బియ్యం తో ప్రజలు సరిగ్గా తినలేక అనారోగ్య సమస్యలతో బాధపడ్డారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ తో అందించాము అని అన్నారు. అలాగే మహిళల కీ ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్ ,గ్యాస్ సిలిండర్ 500 వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాము అని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒక విప్లవమా విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన ఋణత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని, మన ప్రభుత్వం గ్రామాల లోని ప్రజలకు ఇల్లు కట్టుకోవడానికి ఉచిత ఇసుక, మట్టి అనే దానిని కూడా ప్రవేశపెట్టడం జరిగిందని రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తాహీశీల్దార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుబాలించిన గుడ్ మార్నింగ్ పాఠశాల స్పోర్ట్స్ డే కార్యక్రమం

- **విద్యార్థుల నృత్యాలతో అలరించిన స్పోర్ట్స్ డే**



**చట్టం రామగుండం :** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ద్వారకా నగర్ లో గల గుడ్ మార్నింగ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో స్పోర్ట్స్ మరియు కల్చరల్ కార్యక్రమం కన్నుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సన్మారావు డైరెక్టర్లు మరియు అతిథిగా గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి తో పాటు మరో ఇద్దరు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వల అనంతరం సమ్మరావు మాట్లాడుతూ ద్వారకా నగర్లో గుడ్ మార్నింగ్ పాఠశాలను ఒక లక్ష్యం ఒక సిద్ధాంతం ప్రకారంగా నిరుద్యోగులైన యువకులను కలిసి ఏర్పాటు చేశామని చాలా సంవత్సరాల నుండి పదవ తరగతిలో అత్యంత ఫలితాలను సాధిస్తూ ఏరియాలో ఒక ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దామన్నారు అలాగే వారం రోజుల క్రితం జరిగిన పదో తరగతి పాఠశాలలో అత్యధిక మార్పులు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన ముత్యాలు హాజరైన పోషకులను సభికులను ఎంతో ఆదరింపజేశాయి చిన్నారులు సైతం మేమేం తక్కువ కాదంటూ చేసిన గ్రూపు డాన్సులు పలువురిని ఆకట్టుకున్నాయి డాన్సులు చేస్తున్నప్పుడు విద్యార్థులు పోషకులు కేరింతలతో చప్పట్లతో స్వాగతిస్తున్న తీరు చూడముచ్చటగా ఉంది ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం నాలుగు గంటల వరకు కొనసాగగా అత్యధిక డ్యాన్సులు చేస్తూ పాటలు పాడుతూ విద్యార్థులు చేసిన డ్యాన్సులు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి.

## ప్రజల అవసరాలే మా కార్యాచరణకు మార్గదర్శకం

- **సన్న బియ్యం పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలి**



**చట్టం రామగుండం :** సన్న బియ్యం పథకాన్ని మరింత ప్రభావవంతంగా ప్రజలకు అందించేందుకు, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, 31వ డివిజన్ శివాజీ నగర్లో మనాలి ఠాకూర్ ప్రారంభించారు. తన చిరునవ్వుతో ప్రజల్లోకి అడుగుపెట్టిన ఆమె, రేషన్ కార్డు పట్టుకుని నిలబడి ఉన్న మహిళలతో, వృద్ధులతో, చిన్నారులతో ముచ్చటించారు. “మీకు బియ్యం సరైన బరువులో వస్తుందా? నాణ్యత బాగుందా?” అని ఆప్యాయంగా అడిగారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ సంక్షేమం అనేది కేవలం డాక్యుమెంట్లలో ఉండేది కాదు, అది ప్రతి ఇంటి వంటగదిలో కనిపించాలి. మక్కాన్ సింగ్ నిత్యం చెప్పేది అదే - ప్రజల అవసరాలే మా కార్యాచరణకు మార్గదర్శకం. ఆలాగే, అందరికీ నిష్పాక్షికంగా, పారదర్శకంగా బియ్యం అందేలా అధికారులకు సూచనలు చేశారు. "ఇక్కడొచ్చింది ఒక కార్యక్రమానికి మాత్రమే కాదు, ప్రతి పేదింటికి మద్దతుగా నిలబడటానికి," అని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో జాప్యం... ప్రజల్లో నమ్మకం కోల్పోతున్న ప్రభుత్వం.?

- **ప్రతి కీలక నిర్ణయంలో వెనుకడుగు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.?**
- **మంత్రివర్గ విస్తరణలో జాప్యం.?**
- **సర్పంచ్ ఎన్నికల జాప్యం.?...గ్రామీణ అభివృద్ధికి బ్రేకులు.**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తొందరపాటు మరియు అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రతిష్ఠాత్మక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పాలనలో స్థిరత లేకపోవడం, న్యాయస్థానాల నుండి వరుస మందలింపులు వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయి.

**న్యాయస్థానాల తీవ్ర ప్రతిఘాత**

హైకోర్టు మరియు సుప్రీంకోర్టు రెండూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుపై అసహనాన్ని వ్యక్తం చేశాయి. లగచర్ల భూ వివాదం విషయంలో హైకోర్టు కఠినంగా ప్రతిస్పందించగా, హెచ్సివై కంచెగచ్చిబౌలి భూవివాదంపై సుప్రీంకోర్టు నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ప్రతి కీలక నిర్ణయం తీసుకున్న తర్వాత వెనక్కి తగ్గడం కాంగ్రెస్ పాలనలో మరింత విమర్శలను తెచ్చిపెట్టింది.

**సర్పంచ్ ఎన్నికల జాప్యం.?...గ్రామీణ అభివృద్ధికి బ్రేకులు.**

ప్రజల జీవితం నిత్య సంబంధాలపై ప్రభావం చూపే సర్పంచ్ ఎన్నికల జాప్యం గ్రామీణ అభివృద్ధిని వెనక్కి నెట్టేస్తోంది. స్థానిక శాసన సంస్థల ఎంపిక జరగకపోవడం వల్ల పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ప్రజాప్రతినిధులు లేని పరిస్థితుల్లో గ్రామాల్లో పాలన చతికిల పడింది. దీంతో, గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**మంత్రివర్గ విస్తరణలో జాప్యం.?**

15 నెలల క్రితం అధికారంలోకి వచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గాన్ని పూర్తిగా రూపొందించుకోలేకపోయింది. 6 మంత్రి పదవులు ఇంకా ఖాళీగా ఉండటం, పార్టీలోని అంతర్గత విభేదాలను తెలియజేస్తున్నాయి. ఈ జాప్యం వల్ల అనేక మంత్రిత్వ శాఖల పనులు నిర్వహణ లోపించాయి.

**ప్రతిష్టకు ప్రమాదం...పునరాలోచన తప్పని పరిస్థితి**

15 నెలల పాలన ముగిసిన సమయంలోనూ, ప్రజలకు స్పష్టమైన పాలనా రూపం కనిపించకపోవడం, హామీల అమలులో జాప్యం, న్యాయపరమైన మందలింపులు ఇవన్నీ కలసి కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారాయి. ఒక పక్షాన ప్రజలు ఆశించిన విధంగా పాలన సాగకపోవడం, మరో పక్కా ప్రభుత్వం ప్రతిసారీ వెనక్కి అడుగులు వేయడం వల్ల పరిపాలనపై గంభీర అనుమానాలు తలెత్తుతున్నాయి.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలకి బ్రేక్ వేసి, ప్రజల ఆకాంక్షల మేరకు సుస్పష్టతతో, సమగ్రతతో పాలన సాగించే మార్గం అనుసరించకపోతే, వచ్చే రోజుల్లో రాజకీయంగా తీవ్ర ప్రతికూలతలు ఎదుర్కోవాల్సి రావచ్చని రాజకీయ విశ్లేషకులు నిపుణులు భావిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



**చట్టం /హనుమకొండ:** హనుమకొండ జిల్లా పరిధిలోని ఆయా మండలాలలో ఎంపిక చేసిన గ్రామాలలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, 2బీహెచ్ కే ఇళ్ల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా లో ని ఆయా మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ఎంత వరకు వచ్చాయి, బేస్మెంట్ దశకు ఎన్ని వచ్చాయి, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, తదితర వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూపన్లు అధికారులు అందజేయాలని అన్నారు. నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వారంలో మూడు రోజులు అధికారులు పర్యవేక్షించాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన వాటికి బిల్లుల చెల్లింపునకు పంపాలని అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులుగా ఉన్న పురుషుల కుటుంబాలకు చెందిన వాటిలో రేషన్ కార్డులో ఉన్న మహిళ పేరును ఖరారు చేస్తూ జాబితా ను సమర్పించాలని అన్నారు. అదేవిధంగా యూడిఐడి కార్డులు, చేయూత పెన్షన్లపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా హౌసింగ్ అధికారి రవీందర్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస రావు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM